జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 74 | హైదరాబాద్, జనవరి 04 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## లాక్ డౌన్ అవసరం లేదు..

### ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్: తెలంగాణలో ప్రస్తుతం లాక్ డౌన్ అవసరం లేదని, వైద్యశాఖ అధికారులు కూడా అదే నివేదిక అందించినట్లు సీఎం కేసీఆర్ తెలిపారు. ఒమిక్రాన్ పట్ల భయం అవసరం లేదని, అదే సమయంలో అజాగ్రత్త పనికిరాదన్నారు. ఒమిక్రాన్ ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆస్పత్రుల్లో మౌలిక వసతులు సమకూర్చుకోవాలని, ఆక్సిజన్ బెడ్స్, మందులు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఒమిక్రాన్ పట్ల భయం అవసరం లేదన్నారు. అందరూ కరోనా నిబంధనలు పాటించాలని, మాస్కు తప్పనిసరిగా ధరించాలని సీఎం సూచించారు. 35 లక్షలు ఉన్న టెస్టింగ్ కిట్లను 2 కోట్లకు పెంచాలని, ఆస్పత్రుల్లో ఖాళీలను భర్తీ చేయాలని సూచించారు. మున్సిపాలిటీల్లో హైదరాబాద్ తరహాలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

# రంగంలోకి కేటీఆర్.. ?

హైదరాబాద్, జనవరి 3,:తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్షాలు ఏ స్థాయిలో అధికార టీఆర్ఎస్‌ని టార్గెట్ చేసి ముందుకెళుతున్నాయో తెలిసిందే. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్‌లు టీఆర్ఎస్‌ని వాయించేస్తున్నాయి. ప్రజా సమస్యలపై తీవ్ర స్థాయిలో గళం విప్పుతున్నాయి. ఎక్కడకక్కడ రోడ్డు మీదకు వచ్చే పోరాటాలు చేస్తున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ రాజకీయాలు టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నడుస్తున్నట్లు కనిపిస్తున్నాయి. ప్రతి జిల్లాలోనూ టీఆర్ఎస్‌పై వ్యతిరేకత కనిపిస్తోంది. సీఎం స్థాయిలో కాకపోయిన చాలామంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజా వ్యతిరేకతని ఎదురుకుంటున్నారని తెలుస్తోంది. దీంతో బీజేపీ, కాంగ్రెస్‌లకు మంచి అడ్వాంటేజ్



వచ్చింది. ఈ అంశాన్ని వాడుకుని రాజకీయంగా బలపడేందుకు ప్రయత్నిస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ బాగా దూకుడుగా ఉంది. ఎక్కడపడితే అక్కడ టీఆర్ఎస్‌కు చెక్ పెట్టడానికి చూస్తుంది. ఇప్పటికే ఆ పార్టీ ధాన్యం కొనుగోలుపై టీఆర్ఎస్‌ని గట్టిగా టార్గెట్ చేసింది. అలాగే నిరుద్యోగుల సమస్యపై కూడా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు.

(మిగతా 2లో..)

## స్నేహ గ్రూప్ సంస్థల చైర్మన్ డాక్టర్ కె.శివ భాగ్యారావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమారావు



హైదరాబాద్, జనవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి) : స్నేహ గ్రూప్ సంస్థల చైర్మన్ డాక్టర్ కె శివ భాగ్యారావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమారావు. గత ఇరవై సంవత్సరాలుగా సామాజిక ఆర్థిక రంగాల్లో బహుజన సమాజానికి విశేష సేవలు అందిస్తున్న శివ భాగ్యారావు ను త్వరగా రాజకీయాల్లోకి రావాలని భీమారావు కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన డాక్టర్ శివ భాగ్యారావు రాజకీయాల్లోకి వచ్చే విషయంలో కార్యాచరణ చేస్తున్నట్టు తెలిపారని భీమారావు అన్నారు.

# బండి సంజయ్ కి 14 రోజుల రిమాండ్..




కరీంనగర్ : తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కి 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది కరీంనగర్ కోర్ట్. కోవిడ్ నిబంనలను ఉల్లంఘిస్తూ సభ నిర్వహించడంతో పాటు పోలీసులపై అనుచితంగా ప్రవర్తించడం వంటి కేసుల్లో రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చింది. నిన్న అదుపులోకి తీసుకున్న బండి సంజయ్ ని పోలీసులు ఈరోజు కోర్టు ముందు హాజరుపరిచింది. బండి సంజయ్ కి రిమాండ్ విధించడంతో పాటు బెయిల్ పిటీషన్ ను తిరస్కరించింది. దీంతో ఆయన్ను కరీంనగర్ జైలుకు తరలించనున్నారు. ఉపాధ్యాయ బదిలీలు రద్దు చేయాలని, ప్రభుత్వం తీసుకువచ్చిన 317 జీవో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తూ.. బండి సంజయ్ నిన్న కరీంనగర్ లోని ఆయన ఆఫీసులో దీక్ష చేస్తున్న క్రమంలో పోలీసులు అరెస్ట్ చేశారు. కోవిడ్ నిబంధనలకు వ్యతిరేఖంగా సభ నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. రాత్రి అంతా అదుపులో ఉంచుకున్న తరువాత ఈ రోజు ఉదయం కోర్టులో ప్రవేశపెట్టారు. అయితే బండి సంజయ్ తో పాటు మరో నలుగురిని కోర్ట్ లో హాజరుపరిచారు. ఈ ఘటనలో ఇప్పటికే పోలీసులు 16 మందిపై కేసులు పెట్టారు.

ఇప్పటికే బండి సంజయ్ కి మద్దతు తెలుపుతూ.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పలు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం తీరును ఖండించారు. ఇటీవల బై ఎన్నికల్లో గెలిచిన తరువాత టీఆర్ఎస్ ప్రభుత్వానికి పిచ్చి పట్టిందని.. పోలీసుల తీరుపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఐదు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు ఈసీ లేఖ




న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సిన ఐదు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు భారత ఎన్నికల కమిషన్ సోమవారంనాడు లేఖ రాసింది. కోవిడ్ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను వేగవంతం చేయాలని కోరింది. మణిపూర్‌లో వ్యాక్సినేషన్ తొలి డోసు తీసుకున్న వారి శాతం చాలా తక్కువగా ఉండటం పట్ల ఎన్నికల కమిషన్ ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఎన్నికల కమిషన్ టీమ్‌లు ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటించి ఎన్నికల సంసిద్ధతను స్వయంగా సమీక్షించడం ప్రారంభించింది. ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల మూడు రోజుల పాటు ఈసీ పర్యటించింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రధాన పార్టీల ప్రతినిధుల అభిప్రాయాలను అడిగి తెలుసుకుంది. (మిగతా 2లో..)



### రాహుల్ గాంధీ యాక్సిడెంటల్ హిందూ: యోగి

అమేథీ: కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ యాక్సిడెంటల్ హిందూ అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎద్దేవా చేశారు. రాహుల్ పూర్వీకులు తాము యాక్సిడెంటల్ హిందువులమని చెప్పుకునేవారని యోగి గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన రాహుల్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. రాహుల్ తనను తాను హిందువున ని ఎప్పటికీ చెప్పుకోలేరని యోగి సెటైర్ వేశారు. రాహుల్ కేరళకు వెళ్లి అమేథీకి వ్యతిరేకంగా మాట్లాడతారని, విదేశాలకు వెళ్లి భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడతారని విమర్శించారు.

## రూ.250 కోట్లతో జహీరాబాద్‌లో...

# వన్-మోటో ఈ-స్కూటర్

హైదరాబాద్, : జనవరి 3,: ఇండియాలోని ప్రీమియం ఎలక్ట్రిక్ వెహికల్స్ అందుబాటులోకి తెచ్చేందుకు బ్రిటీష్ బ్రాండ్ వన్-మోటో ముందుకొచ్చింది. భారతదేశంలో తమ వన్-మోటోకు చెందిన తయారీ యూనిట్ ను తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు సదరు సంస్థ ఓ అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. హైదరాబాద్ శివారులో ఆ బ్రాండ్ తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతుతో ఎలక్ట్రిక్ వెహికల్స్ లో విప్లవాన్ని సృష్టిస్తామని బలంగా నమ్ముతున్నట్లు వన్-మోటో సంస్థ ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ తయారీ యూనిట్ కోసం దాదాపు రూ.250 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నట్లు వన్-మోటో సంస్థ సీఈవో శుభంకర్ చౌదరి తెలిపారు.



(మిగతా 2లో..)

## మోదీజీ..ఇకనైనా మంత్రిని తొలగించండి: రాహుల్



న్యూఢిల్లీ: లఖింపూర్ ఖేరి హింసాత్మక ఘటనలో నిందితుడిని కాపాడేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సోమవారంనాడు ఆరోపించారు. కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను ఇప్పటికైనా తొలగించాలని డిమాండ్ చేశారు. లఖింపూర్ ఘటనలో అజయ్ మిశ్రా తనయుడు ఆశిష్ మిశ్రాను ప్రధాన నిందితుడిగా పేర్కొంటూ సిట్ సోమవారంనాడు ఛార్జిషీటు దాఖలు చేసిన నేపథ్యంలో రాహుల్ తాజా డిమాండ్ చేశారు. సిట్ తన ఛార్జిషీటులో 14 మంది పేర్లు చేర్చింది. వీరిలో 13 మంది ఇప్పటికే అరెస్టయ్యారు. సిట్ చార్జిషీటులో ఆశిష్ మిశ్రా"వీడియా రూపంలో సిట్ 5,000 పేజీల ఛార్జిషీటును యావత్ దేశ ప్రజలు చూశారు. ఇంత జరిగినా నిందితుడిని కాపాండేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది" అని రాహుల్ హిందీలో ట్వీట్ చేశారు. కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రాను తొలగించండి అంటు ట్వీట్‌కు య్యాష్‌ట్యాగ్ ఇచ్చారు.

# రేవంత్ రెడ్డికి రెండవ సారి కరోనా!

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు (టీపీసీసీ చీఫ్), ఎంపీ రేవంత్ రెడ్డి మరోసారి కరోనా బారిన పడ్డారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే తన ట్విట్టర్ ఖాతా ద్వారా వెల్లడించారు. జ్వరం, సల్ప కొవిడ్ లక్షణాలు ఉన్నట్లు చెప్పారు.రేవంత్ రెడ్డికి కరోనా సోకడం ఇది రెండో సారి కావడం గమనార్హం. గత ఏడాది మార్చిలోను ఆయన కరోనా బారిన పడ్డారు. అప్పుడు కూడా స్వల్ప లక్షణాలు మాత్రమే ఉన్నాయని వెల్లడించారు.ప్రస్తుతం. ప్రస్తుతం తాను ఐసోలేషన్‌లో ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు.ఇటీవలి కాలంలో రేవంత్? రెడ్డి వివిధ కార్యక్రమాలకు హాజరయ్యారు. రచ్చబండ కార్యక్రమాన్ని తలపెట్టగా.. పోలీసులు ఆయన్ను హౌస్? అరెస్ట్ చేశారు. ఈ పరిస్థితులన నడుమ ఆయన పార్టీ శ్రేణుల్లో పలువురిని కలిశారు. కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున ఆయన్ను కలిశారు.ఈ నేపథ్యంలో ఇటీవలి కాలంలో తనను కలిసిన ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు పాటించాలని రేవంత్? రెడ్డి సూచించారు.



"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్







# మంచిర్యాల, ఆసిపాబాద్ జిల్లాలో క్యాలెండర్‌ల ఆవిష్కరణ

- ప్రజాపాలన దినపత్రిక తక్కువ సమయంలో ప్రజాదరణ పొందింది
- అసిఫాబాద్ డి పి ఆర్ ఓ కృష్ణమూర్తి, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్
- పత్రికలు ప్రజల ఆదరణ పొందాలి
- డిపిఆర్వో సంపత్ కుమార్

మంచిర్యాల బ్యూరో, అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి03, ప్రజాపాలన. బహుజనుల గొంతుకై రెండు తెలుగు రాష్ట్రాల లో ప్రజాదరణ పొందిన ప్రజాపాలన తెలుగు దినపత్రిక క్యాలెండర్–2022 లను ఆసిపాబాద్, మంచిర్యాల జిల్లా లలో సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) నాయకులతో కలిసి, ఆయా జిల్లాల డిపిఆర్వో లు ఆవిష్కరించారు. మందుగా మంచిర్యాల డిపిఆర్వో సంపత్ కుమార్ ను పత్రిక విలేకరులు సన్మానించారు. అనంతరం ఆయన క్యాలెండర్–2022ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపిఆర్వో మాట్లాడుతూ పత్రిక లు ప్రజల ఆదరణ పొందాలని , వాస్తవాలను వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలని అన్నారు. టియు డబ్ల్యుజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు మంగపతి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం విలేకరుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు పాల్గొన్నారు.

**తక్కువ సమయంలో ప్రజాదరణ పొందింది**

ప్రజాపాలన తెలుగు దినపత్రిక 2022 క్యాలెండర్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డి పి ఆర్ ఓ కార్యాలయంలో డి పి ఆర్ ఓ కృష్ణమూర్తి , తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ లు జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన దినపత్రిక తక్కువ సమయంలో ప్రజాదరణ పొందిందని పేర్కొన్నారు . ఈ సందర్భంగా ప్రజా పాలన దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తుమోజు సురేష్ చారి ని అభినందించా రు. భవిష్యత్తులో ప్రజాపాలన దినపత్రిక మరింత ఆదరణ పొందాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, పాత్రికేయు లు రావుల శంకర్, డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెనుగోళ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



మధిర జనవరి 3 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో తన స్వగ్రామంలో లో సావిత్రిబాయి పూలేగారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం స్వీట్లు పంచుకుని ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, 1831 జనవరి 3– 1897 మార్చి 10 భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి.ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

# చిన్న సినిమాలకు లైఫ్

హైదరాబాద్, జనవరి 3, :సంక్రాంతి బరి నుండి 'ట్రిపుల్ ఆర్' మూవీ తప్పుకోవడం కాదు గానీ? చిన్న చిత్రాల నిర్మాతలకు అది జాక్ పాట్ గా మారింది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో తమ చిత్రాలను విడుదల చేసుకోవడం కష్టం అని భావించిన చాలామంది చిన్న చిత్రాల నిర్మాతలు ఇప్పుడు సంక్రాంతి సీజన్ ను క్యాష్ చేసుకునే పనిలో పడ్డారు. ఇప్పటికే సితార ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ సిద్ధు జొన్నలగడ్డతో తీసిన 'డిజె టిల్లు' చిత్రాన్ని జనవరి 14న విడుదల చేస్తామని ప్రకటించగా, ఆ మర్నాడే అంటే జనవరి 15న 'హీరో' మూవీ రిలీజ్ చేయబోతునట్టు నిర్మాతలు తెలిపారు. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో తన కుమారుడు గల్ల అశోక్ ను హీరోగా పరిచయం చేస్తూ గల్లా జయదేవ్, పద్మావతి ఈ సినిమాను నిర్మించారు.అలానే డిసెంబర్ 31న విడుదల కావాల్సిన రానా '1947' చిత్రాన్ని జనవరి చివరిలో లేదా ఫిబ్రవరిలో విడుదల చేస్తామని తెలిపిన ప్రముఖ నిర్మాత సి. కళ్యాణ్ ఇప్పుడు మనసు మార్చుకుని దాన్ని జనవరి 7న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటన ఇచ్చారు.

## మూడ్రోజుల్లో 50 లక్షల రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్: దేశంలో టీనేజర్లకు కరోనా వ్యాక్సినేషన్ ఇవాళ షురూ అయ్యింది. సోమవారం ఉదయం దేశవ్యాప్తంగా 15 ఏండ్ల నుంచి 18 ఏండ్ల లోపు వారికి వ్యాక్సినేషన్ మొదలుపెట్టారు ఆరోగ్య సిబ్బంది. వేగంగా వ్యాక్సిన్ ప్రక్రియను చేపట్టారు. రాత్రి 7 గంటల వరకు 37 లక్షల 84 వేల 212 మంది టీనేజర్లకు వ్యాక్సిన్ వేశారు. ఈ మేరకు కొవిన్ పోర్టల్‌లో సమాచారం అప్‌డేట్ చేసింది కేంద్ర ఆరోగ్య శాఖ. కాగా, దేశంలో ఇప్పటి వరకు మొత్తం 146.63 కోట్ల డోసుల వ్యాక్సిన్లు వేసినట్లు పేర్కొంది. ఇందులో 85.38 కోట్లు ఫస్ట్ డోసు అని, 61.25 కోట్లు రెండో డోసు అని తెలిపింది కేంద్రం. ఇక ఇవాళ ఒక్క రోజే దాదాపు 94 లక్షల డోసుల వ్యాక్సిన్ వేసినట్లు కేంద్రం తెలిపింది.

50 లక్షల మందికి పైగా రిజిస్ట్రేషన్

జనవరి 3 నుంచి 15 – 18 ఏండ్ల మధ్య వయసు వారికి కరోనా వ్యాక్సిన్ వేయనున్నట్లు గత వారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. జనవరి 1 నుంచి వ్యాక్సినేషన్ కోసం టీనేజర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ప్రకటించారు. జనవరి 10 నుంచి ఫ్రంట్ లైన్ వారియర్లు, హెల్త్ సిబ్బంది, 60 ఏండ్లు పైబడిన వృద్ధులకు బూస్టర్ డోసు వేయనున్నట్లు చెప్పారు. కరోనా కేసుల పెరుగుదల, ఒమిక్రాన్ వేరియంట్ టెన్షన్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది కేంద్రం. అయితే టీనేజర్ల వ్యాక్సినేషన్ కోసం జనవరి 1 నుంచి కొవిన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పించారు. ఈ మూడ్రోజుల్లో ఇప్పటి వరకు 50.28 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రస్తుతం టీనేజర్లకు కేవలం కొవాగ్జిన్ వ్యాక్సిన్ మాత్రమే వేస్తున్నారు.

## స్నేహా గ్రూప్ కేంద్ర కార్యాలయంలో ...

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



హైదరాబాద్ : చదువుల తల్లిగా సావిత్రిబాయి పూలే మొట్టమొదటిసారి దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశంలో ఆడపిల్లల చదువు, వాళ్ల అభివృద్ధి గురించి మాట్లాడుకోవాలంటే ఎవరికైనా ముందుగా గుర్తుకు వచ్చేది సావిత్రిబాయి పూలే గారే నని అని స్నేహా గ్రూపు మేనేజింగ్ డైరెక్టర్ కటికల క్రాంతి కుమార్ అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా నేటి మహిళాలోకం నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఫైనాన్స్ డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ పశ్చిమ మహారాష్ట్రలోని నయగావ్ అనే గ్రామంలోని ఒక రైతు కుటుంబంలో 1831 జనవరి 3న సావిత్రిబాయి జన్మించిందని, అప్పటి సంప్రదాయం ప్రకారం తొమ్మిదో ఏటనే జ్యోతిరావు పూలేతో ఆమెకు పెళ్లయిందని, పెళ్లయినప్పటి నుంచే సామాజిక కార్యక్రమాల్లో భర్తకు అన్ని విధాలుగా సావిత్రి బాయి పూలే తోడుగా నిలిచారని వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, అంబేద్కర్ టీవీ డైరెక్టర్ ఇనుగాల భీమారావు మాట్లాడుతూ సావిత్రీ బాయి పూలే సేవా నిరతిని కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది లలిత, కృష్ణవేణి, అరుణ, మౌనిక, లలిత, వాసవి, సరిత, వసుంధర, కీర్తి, కుమారి, రాము, వెంకటేశ్వర్లు, రామారావు, రవి, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసి లకు పోలీసులు ఎప్పుడు అండగా ఉంటారు: జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 03 (ప్రజా పాలన) : ఆదివాసీలకు పోలీసులు ఎల్లవేళలా అండగా ఉంటారని జిల్లా ఎస్పీ కె సురేష్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఎస్పి సురేష్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఎస్పీ కి విన్నవించారు. వాటిపై ఎస్ పి సురేష్ కుమార్ సానుకూలంగా స్పందించి, సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆదివాసీలకు నిజమైన అండ పోలీసులు మాత్రమే అందిస్తారని, సంఘవిద్రోహ శక్తుల కు ప్రజాస్వామ్య వ్యవస్థలో చోటు ఉండకూడదని, వారికి ఏ విధంగా సహకరించకూడదని, ఎస్పీ అన్నారు. త్వరలో నిరుద్యోగ ఆదివాసి యువకులకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే పోలీస్, ఇతర ఉద్యోగాల్లో స్థానిక అభ్యర్థుల ఎంపిక ఆదివాసీలు నియామకం అయ్యేలా, కాంపిటేషన్ కోచింగ్ ప్రక్రియలో భాగంగా ఉత్తమ పాకాల్టీ నియమించి తరగతులు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఆదివాసీ నాయకులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, తిర్యాని ఎస్సై రామారావు, గోండ్వానా సెంటర్ జాతీయ ఉపాధ్యక్షుడు సిడమ్ అర్జు మాస్టర్,పొందూరు సుధాకర్, మోతీ రామ్,ఆదివాసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ జి ఓస్ నేషనల్ నెట్ వర్క్ ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిభాయ్ పూలే జయంతి వేడుకలు...



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : మహిళా జనోద్ధరణకు సావిత్రిభాయ్ పూలే సేవలు చిరస్మరణీయమైనవని అన్నారు రాష్ట్ర బిసి కార్పొరేషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్. సావిత్రిభాయ్ పూలే 191వ జయంతిని పురస్కరించుకుని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ బండారు శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు.ఎన్ జి ఓస్ నేషనల్ నెట్ వర్క్ ఫోరం అధ్యక్షుడు ఆరేపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలందరూ సావిత్రిభాయ్ పూలే సేవలను కొనియాడారు. మహిళలకు చదువు ఆవశ్యకతను తెలియజేసిన మొదటి గురువుగా సావిత్రిభాయ్ పూలే పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.ఈ సందర్భంగా వకుళాభరణం కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఎన్ జి ఓస్ నేషనల్ నెట్ వర్క్ ఫోరం ఆధ్వర్యంలో వినూత్నంగా మహిళా మణులను సత్కరించుకోవడం ఆనందంగా ఉందన్నారు.రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కొరకు ఎనలేని కృషి చేసిన సావిత్రిభాయ్ పూలే సేవలను ఎప్పటికీ మర్చిపోలేనివని,మహిళలకు విద్యావిధానంలో సమూల మార్పులు రావడం ఆమె నుండే మొదలైందన్నారు.తెలంగాణ ప్రభుత్వం మహిళల కొరకు బహుజనుల కొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు.దళితబంధు అందుకోక ఉదాహరణగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బహుజనుల అభివృద్ధికి చేపట్టిన పథకాలు దేశ ప్రజలందరికీ ఆదర్శం అన్నారు. ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 60 ఎన్ జీ ఓ లు ఏకతాటిపైకి వచ్చి ఒక ఫోరంగా ఏర్పడి పలు రంగాలలో రాష్ట్రాభివృద్ధికి, దేశాభివృద్ధికి పాటుపడుతున్నాయని,రాష్ట్రాభివృద్ధిలో ఎన్ జీ ఓ లకు భాగం కల్పించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ జి ఓస్ నేషనల్ నెట్ వర్క్ ఫోరం నాయకులు మాధవి,మాదాసు లింకన్,వాణి,పిల్లోడి లక్ష్మయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రంగంలోకి కేటీఆర్.. ?

(మొదటి పేజీ తరువాయి)

పైగా ప్రతి జిల్లాలోనూ బలపడటమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతుంది. ఈ క్రమంలో బీజేపీకి చెక్ పెట్టడానికి, టీఆర్ఎస్ బలం తగ్గకుండా చూసుకోవడానికి కేసీఆర్, కేటీఆర్‌లు ఫీల్డ్‌లో దిగారు. మామూలుగా అయితే కేసీఆర్ పెద్దగా జనంలోకి రారు. కానీ హుజూరాబాద్ ఉపఎన్నిక తర్వాత బయటకొస్తున్నారు. కేసీఆర్ జిల్లాల పర్యటనలు పెట్టుకున్నారు. అటు కేటీఆర్ కూడా అదే పనిలో ఉన్నారు.ఇక తాజాగా తండ్రికొడుకులు నల్గొండలో పర్యటించారు. ఒకరి తర్వాత ఒకరు నల్గొండ జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలని ప్రారంభించారు. తాజాగా కేటీఆర్?నల్గొండ పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఐటీ హబ్‌కు శంకుస్థాపన చేశారు. 3 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా దీన్ని నిర్మించనున్నారు. అంటే తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందనే కోణాన్ని చూపిస్తున్నారు. ఇటు మంత్రి హరీష్ రావు సైతం ఆయా జిల్లాలు చుట్టుముట్టేస్తున్నారు. ఇలా అందరూ బయటకొచ్చి పనులు చేయాల్సిన పరిస్తితి వచ్చింది. మరి ఇలా బయటకొచ్చిన కేసీఆర్–కేటీఆర్‌లు టీఆర్ఎస్‌పై ఉన్న నెగిటివ్‌ని పోగొడతారో లేదో చూడాలి.

## వరద సాయం కోసం కేంద్రంపై ఒత్తిడి ఎంపీ ఇళంగోవన్ వెల్లడి

(మొదటి పేజీ తరువాయి)

చెన్నై/అడయార్, జనవరి 3: రాష్ట్రంలో డీఎంకే ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కేంద్ర ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో నిధులు రాలేదని డీఎంకే ఎంపీ టీకేఎస్ ఇళంగోవన్ అన్నారు. ముఖ్యంగా ఈశాన్య రుతుపవనాల ప్రభావం తో కురిసిన వర్షాలు, సంభవించిన వరదల కారణంగా రూ.6230 కోట్ల మేర నష్టం వాటిల్లిందన్నారు. కానీ ఒక్క రూపాయి కూడా కేంద్రం ఇవ్వలేద న్నారు. ఇదే విషయంపై కేంద్రానికి ముఖ్యమంత్రి స్టాలిన్ పలుమార్లు లేఖలు రాశారన్నారు. గత నెల 29న కూడా సీఎం కేంద్రానికి లేఖరాయగా, మరుసటి రోజున కేంద్ర ఆర్థిక శాఖ అధికారులతో డీఎంకే ఎంపీలు సమా వేశమై నిధులు కేటాయించాల్సిందిగా కోరినట్టు ఆయన చెప్పారు. కానీ, కేంద్రం మాత్రం నిధులు విడుదల చేయలేదన్నారు.

## రూ.250 కోట్లతో జహీరాబాద్‌లో..

# వన్-మోటో ఈ-స్కూటర్

(మొదటి పేజీ తరువాయి)

ఏడాది లక్ష్యం..

వన్–మోటో తయారీ యూనిట్ తెలంగాణలో స్థాపించిన మొదటి ఏడాదిలో దాదాపుగా 40 వేల ఎలక్ట్రిక్ వెహికల్స్ ను తయారు చేయాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ఆ సంస్థ సీఈవో వెల్లడించారు. తమ సంస్థ ద్వారా ప్రత్యక్షంగా 500 మందికి పరోక్షంగా 2 వేల మందికి పైగా ఉపాధి కల్పించినట్లు అవుతుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ లో స్థాపించనున్న తయారీ కర్మాగారాన్ని దాదాపు 15 ఎకరాల విస్తీర్ణంలో ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్లాంట్ లో అదనపు సెమీ–రోబోటిక్స్ తో మేజర్ అటోమేషన్ ఇంటిగ్రేషన్ తో పాటు అత్యాధునిక ఉత్పత్తులను ఉత్పత్తి చేసేందుకు తయారీ యంత్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవలే గ్రేటర్ నోయిడా వేదికగా జరిగిన ఎక్స్ పో లో తమ కొత్త ఈ–స్కూటర్ ను ఎలక్టాను వన్–మోటో సంస్థ విడుదల చేసింది. గతేడాది నవంబరులో భారత మార్కెట్లోకి వచ్చిన ఈ బ్రాండ్.. ఇప్పటికే మూడు వేరియంట్స్ ను విపణిలో ప్రవేశపెట్టింది. బైకా, ఎలెక్టా, కమ్యూటా అనే ఈ–స్కూటర్ వేరియంట్స్ ను భారత మార్కెట్లో అందుబాటులో ఉంచింది వన్–మోటో. తెలంగాణలోని హైదరాబాద్ లో ఏర్పాటు చేయనున్న ప్లాంట్ ద్వారా రెండు ఇండియన్ ఫ్లీట్ లలో పాటు అన్నీ వన్–మోటో ఫ్లీట్ లను ఉత్పత్తి చేయనున్నారు. వీటిని ఎల్లీసియం ఆటోమోటివ్స్ దేశంలోకి ప్రవేశపెట్టనున్నాయి.

## ఐదు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు ఈసీ లేఖ

(మొదటి పేజీ తరువాయి)

అధికారులతో సమీక్షలు జరిపింది. పంజాబ్, గోవా, మణిపూర్, ఉత్తరాఖండ్‌లోనూ పర్యటించేందుకు ఈసీ టీమ్‌లు సిద్ధమవుతున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిలోగా ఈ ఐదు రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి ముగియనుండటంతో దీనికి ముందే కోవిడ్ నిబంధనలు అమలు చేస్తూనే ఎన్నికలు నిర్వహించాలని కొన్ని పార్టీలు అభిప్రాయపడుతుండగా, పెరుగుతున్న కోవిడ్ కేసులను దృష్టిలో ఉంచుకుని ఎన్నికలు వాయిదా వేయాలని మరికొన్ని పార్టీలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో కోవిడ్ వ్యాక్సినేషన్‌ను వేగవంతం చేయాలని ఇటీవల కేంద్రానికి సూచించిన ఎన్నికల కమిషన్ తాజాగా ఇదే విషయమై సత్వర చర్యలు తీసుకోవాలని ఐదు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలను తాజా లేఖలో ఈసీ కోరింది.

## నేడు జరిగే సామూహిక నిరాహార దీక్షను విజయవంతం చేయండి :టీఎస్ యుటిఎఫ్, యు.ఎస్ పి సి



బోనకల్లు జనవరి 3 ప్రజా పాలన ప్రతినిధి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు నేడు ఖమ్మం ధర్నాచౌక్ నందు జనవరి– 4 ,ఉదయం 10 గంటలనుండి జీవో 317 లో సవరణలు చేయాలని, స్థానికత ఆధారంగా జిల్లా కేటాయింపులు చేపట్టాలని, ఇంకా అనేక ఇతర సమస్యల పరిష్కారం కోసం సామూహిక దీక్షలు చేపట్టడం జరుగుతుంది. కావున ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, మండల అధ్యక్షులు బి ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, మండల కోశాధికారి పి పుల్లారావు, మండల ఉపాధ్యక్షులు కె రమేష్,, ఎం సి ఆర్ చంద్ర ప్రసాద్, పీ.నరసింహారావు, కే అనిల్ కుమార్.సదా బాబు, పి గోపాల్ రావు, కే శ్రీనివాసరావు,పి సుశీల, కే.సౌభాగ్యలక్ష్మి, కె నాగలక్ష్మి,, టి పి టి ఎఫ్. నాయకులు బి రమేష్, యాకూబ్ పాషా, రామరాజు, సత్యజిత్ తదితరులు ఉన్నారు.

## మధిర రైల్వే స్టేషన్లు ఉత్తమ ఫైర్ మాన్ గా బండారు రాంబాబు



మధిర జనవరి 3 ప్రజా పాలన ప్రతినిధి :మధిర ఫైర్ స్టేషన్ ప్రధాన ఫైర్ మెన్ బండారు రాంబాబు ఉత్తమ ఫైర్ మెన్ గా అవార్డుకు ఎంపికయ్యారు. కరోనా సమయంలో విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలందించిన పలువురికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారాన్ని ప్రకటించింది. ఖమ్మం జిల్లా నుంచి మధిరకు చెందిన బండారు రాంబాబు ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి రాంబాబు ఉత్తమ సేవా అవార్డు అందుకోనున్నారు. ఫైర్ మాన్ రాంబాబు మాట్లాడుతూ ఉత్తమ సేవా అవార్డు రావటం నా అదృష్టంగా భావిస్తూరీ మధిరనగర వాసులకు ఇది అంకితం తెలిపారు

## స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావం

**దళిత శక్తి ప్రోగ్రాం కన్వీనర్ రవీందర్**



వికారాబాద్ బ్యూరో 03 జనవరి ప్రజా పాలన : బీసీ ఎస్సీ ఎస్టీల స్వరాజ్య పది కిలోమీటర్ల పాదయాత్రకు సంఘీభావం తెలుపుతున్నామని దళిత శక్తి ప్రోగ్రాం కన్వీనర్ రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో మన్నెగూడ నుండి వికారాబాద్ వరకు పాదయాత్రను చేపట్టనున్నామని వివరించారు వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తూ ఉండగా పోలీసులు అడ్డుకున్న విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు ఎవరికీ లేని కోవిడ్ ఆంక్షలు కేవలం దళిత శక్తి ప్రోగ్రాం ఉద్యమానికి విధించడం సరికాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా మండల దళిత శక్తి ప్రోగ్రాం నాయకులు పాల్గొన్నారు.



**ఖమ్మం జిల్లా వైరా మండలం గండగలపాడు సమీపంలో పోలీసులు వాహనాల తనిఖీల్లో బైక్ పై గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్నా పోలీసులు. నిందితుని వద్ద నుంచి లక్ష రూపాయల విలువైన గంజాయి ప్యాకెట్లు బైక్ స్వాధీనం.**

## పోరాటాలతోనే హక్కులు సాధించుకోవాలి




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 03 (ప్రజా పాలన) : పోరాటాలతోనే హక్కులు సాధించుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తలు పేర్కొన్నారు. రాష్ట్రములోని ఉద్యోగులను, నిరుద్యోగులను, ఇబ్బంది పెడుతున్న జీవో 317 ను రద్దు చేయాలని, ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోని వాలని, నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం సావిత్రిబాయి పూలే హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బోర్కుటే శ్యామ్ రావు, అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 191 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో సావిత్రి బాయి పూలే ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుంటూ వారి పోరాటలను అణువు అణువులో నింపుకొని, రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న బదిలీల ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, స్థానికత రిజర్వేషన్లపై, ఆధారపడిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్న నిరుద్యోగులు విభజన ప్రక్రియ ద్వారా బలి అవుతున్న ఉద్యోగులు, యువకులు ఏకమై జీవో నెంబర్ 317 ను రద్దు చేసే వరకు పోరాడాలని, ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా పిలుపునిచ్చామన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత చర్యను3 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నప్పటికీ వారి అభిప్రాయాలను కనీసం పరిగణనలోకి తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా అప్రజాస్వామిక పద్ధతిలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రక్రియను అమలు చేస్తుందని విమర్శించారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలనునిరసిస్తూ విద్యార్థులు, ఉద్యోగుల, తరుపున పోరాడుతామన్నారు. ఈ అంశంపై ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు.

## గ్రామ దేవతల పూజా కార్యక్రమం

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి తాండూర్ మండలం లోని కరణ్కోట్ ఆ సందర్భంగా మండలంలోని గ్రామ దేవతల పూజా కార్యక్రమం వాళ్లకు తాండూరు శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని ఊరేగింపుగా వెళ్లారు ఈ గ్రామ ఈ గ్రామాలలో ఊరడమ్మ పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా ఆయన గ్రామదేవతలను కరుణ వ్యాధి నుండి ప్రజలను కాపాడాలని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరారు కరుణ వ్యాధి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చల్లగా చూడాలని కోరారు ప్రజలు కరుణ వ్యాధుల గురించి భయపడకుండా ఉండాలని ప్రజలకు ధైర్యం చెప్పారు గ్రామదేవతలకు పూజించడం వల్ల ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశ్వర గుప్త మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ట్రెసా డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**జిల్లా ట్రెసా అధ్యక్షుడు బోయిని క్రిష్ణయ్య ముదిరాజ్**



వికారాబాద్ జిల్లా 03 జనవరి ప్రజా పాలన :తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ( ట్రెసా ) 2022 డైరీ, క్యాలెండర్ ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల, అదనపు కలెక్టర్లు మోతిలాల్ , చంద్రయ్య, తాండూర్ ఆర్డిఓ అశోక్ కుమార్ ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ట్రెసా అధ్యక్షులు బోయిని కృష్ణయ్య ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి గడ్డమీది విజయేందర్, జిల్లా కమిటీ సభ్యులు, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు , వికారాబాద్ డివిజన్ , తాండూర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు వారి టిం సభ్యులు పాల్గొనడం జరిగింది .

## యువతీ యువకులు విధిగా వ్యాక్సిన్ వేసుకోవాలి: మేయర్ జక్క వెంకట్ రెడ్డి



మేడిపల్లి, జనవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి) :15 నుండి18 సంవత్సరాల యువతీ యువకులు విధిగా కోవిడ్ వ్యాక్సిన్ వేయించుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సూచించారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులతో కలిసి 15-18 ఏండ్ల మధ్య వయసు యువతీ యువకులకు కోవిడ్-19 టీకాలను మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 15-18 ఏండ్ల మధ్య వయసు పిల్లలకు కోవిడ్-19 వ్యాక్సినేషన్ ప్రారంభం అయినదని, కార్పొరేషన్ పరిధిలోని 15-18 ఏండ్ల మధ్య వయసు యువతీ యువకులందరూ కోవిడ్-19 వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. వ్యాక్సిన్ తీసుకోవడం వలన థర్డ్ వేవ్ కట్టడి మరియు వైరస్ కొత్త పరివర్తనలను నిలువరించడం జరుగుతున్నదని తెలిపారు. 2007 లేదా అంతకంటే ముందు జన్మించిన వారంతా టీకాలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరు మహేష్ , కౌడే పోచయ్య , కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇర్ఫాన్ , డాక్టర్ ప్రతిభ , సీనియర్ నాయకులు మాడుగుల చంద్రా రెడ్డి , అలువాల దేవేందర్ గౌడ్ , ఏనుగు మనోరంజన్ రెడ్డి , మల్లం వెంకటేష్ గౌడ్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద గోపవరం సొసైటీ చైర్మన్ అక్కి రెడ్డి చేతుల మీదగా రుణమాఫీ చెక్కుల పంపిణీ



ఎర్రుపాలెం డిసెంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని పెద్ద గోపవరం సహకార సంఘానికి 2018 కి గాను రుణమాఫీ కింద 50,000 వేల లోపు 122 రైతులకు 41,57,157 రూపాయలు రుణ మాఫీ వచ్చింది. దీనిలో భాగంగా 12 మంది అప్పు దారులు, అప్పు మొత్తం చెల్లించి నందుకు వారికి సోమవారం నాడు ఎర్రుపాలెం సహకార బ్యాంకు నందు 3,96,422 రూపాయల చెక్కులను సహకార సంఘ చైర్మన్ శీలం అక్కి రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అక్కిరెడ్డి మాట్లాడుతూ సంఘంలో ఉన్న ప్రతి రైతు కి సకాలంలో రుణాలు ఇస్తూ, పంటలకు కావలసినటువంటి మందులను కూడా ప్రతి రైతు కి అందే విధంగా, ఇలాంటి రుణమాఫీ లను, ప్రభుత్వం అందించే విధంగా చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు మేనేజర్, మగినం వీరభద్రం, సూపర్ వైజర్ మహేష్, సీఈఓ వీరా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం



జన్నారం రూరల్ జనవరి 3 ప్రజాపాలన:- 317జీవోకు వ్యతిరేకంగా శాంతియుతంగా జామజగరణ దీక్ష చేపట్టిన బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజాయ్ ను కరీంనగర్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు పై బిజేపి అదర్యంలో ప్రభుత్వం దిష్టి బోమ్మను దగ్ధం చేశారు, సిఎం కేసిఆర్ నియంతల వ్యావహరిస్తూ ప్రతి పాక్ష పార్టీ లపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని రానున్న రోజుల్లో టిఆర్ఎస్ కు ప్రజలు బుద్ధిచేపుతారని బిజేపి నాయకులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు గోలి చందు, పార్టీ నాయకులు, రాగుల సూర్యం జక్కుల సురేష్, బద్రినాయక్, ముదేళ్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 15-18 సం.ల వయస్సు వారందరికీ కొవిడ్ వ్యాక్సిన్

**జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, జనవరి 3, ప్రజాపాలన : కొవిడ్ వైరస్ ను నియంత్రించేందుకు ప్రభుత్వం చేపట్టిన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా 15 నుండి 18 సం?ల వయస్సు గల పిల్లలకు కొవిడ్ వ్యాక్సిన్ అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భారతి హెూళికేరి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ కొవిడ్ వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజల సహకారంతో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయ వంతంగా ముందుకు తీసుకువెళ్ళడం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు 15 సం?ల నుండి 18 సం?ల వయస్సు గల పిల్లలకు వ్యాక్సిన్ అందించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇందుకోసం అందరు సహకరించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కొవిడ్ టీకా తీసుకోవాలని తెలిపారు. ఒమిక్రాన్ వేరియంట్ వైరస్ విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు మరింత అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మాస్క్ తప్పనిసరిగా ధరించాలని, బౌతిక దూరం పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. జిల్లాలో మొదటి డోసు వ్యాక్సిన్ తీసుకున్నవారు 103 శాతం ఉండగా రెండవ డోసు తీసుకున్న వారు 77 శాతం ఉన్నారని, ప్రతి ఒక్కరు రెండు డోసుల వ్యాక్సినేషన్ తీసుకొని వైరస్ ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా? కొమురం బాలు, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు అరవింద్, మున్సిపల్ చైర్పర్సన్ పెంట రాజయ్య, వైద్యాధికారులు బాలాజీ, ఫయాజ్ ఖాన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్

ఏపీ మాక్ అసెంబ్లీ లో "ప్రజా సమస్యల మీద మరియు బహుజనులకు ఏమిస్తే అభివృద్ధి చెందుతారు "అనే విషయాల మీద చర్చించటానికి ఆయా శాఖలకు రిప్రజెంటేటివ్ మినిస్టర్ గా పని చేయటానికి ఈ దిగువ తెలిపిన వారు ప్రస్తుతానికి అంగీకారం తెలియపరిచారు

13.Miss N. Sandya
14.Smt K.Mary Helden

ప్రతిపక్ష నాయకుడిగా

4 . మాక్ అసెంబ్లీ లో వివిధ మంత్రిత్వ శాఖలకు రిప్రజెంటేటివ్ మంత్రిగా లేక ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించడానికి ఇష్టమైనవారు తెలియపరచగలరు.


**శివ భాగ్య రావు బహుజన నేషనల్ కన్వీనర్**
**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**
**జై పూలే జై భారత్**

## జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**వికారాబాద్ ఎంపీడీవో మలుగ సత్తయ్య**



వికారాబాద్ బ్యూరో 03 జనవరి ప్రజా పాలన : నూతన సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ నిఖిల, సీఈఓ జానకి రెడ్డి, డిప్యూటీ సీఈఓ సుభాషిణి లకు శుభాకాంక్షలు తెలిపామని వికారాబాద్ ఎంపీడీవో మలుగ సత్తయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వికారాబాద్ మండల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరంలో నూతన ఉత్తేజంతో మండల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి లబ్దిదారునికి అందే విధంగా న్యాయం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఆఫీస్ మండల పంచాయతీ ఆఫీసర్ నాగరాజు ఉపాధిహామీ ఎపిఓ శ్రీనివాస్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ నవీన్ పాల్గొన్నారు.



ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 04, జనవరి 2022

## కరుణాలయంపై కాఠిన్యమా!

నిస్సహాయులకు ఆపన్నహస్తం అందించేందుకు 71 ఏళ్ళ క్రితం ఏర్పాటైన సంస్థ అది. కష్టాల్లో ఉన్న దీనులకు కేయూతనివ్వడానికి అమృతమూర్తి మదర్ థెరెసా ఆరంభించిన కరుణాలయం అది. అలాంటి ఇంటర్నేషనల్ ట్రస్ట్ 'మిషనరీస్ ఆఫ్ ఛారిటీ' (ఎంఓసీ) ఇప్పుడు వివాదాస్పద వార్తల్లో నిలవడం విషాదం. ఆపదలో ఉన్నవారిని ఆదుకొనేందుకు వీలుగా విరాళాలను స్వీకరించడానికి 'విదేశీ విరాళాల నియంత్రణ చట్టం' (ఎఫ్‌సీఆర్‌ఏ) కింద ఆ సుప్రసిద్ధ స్వచ్ఛంద సంస్థ (ఎన్జీఓ)కున్న లైసెన్స్‌ను పొడిగించడానికి కేంద్ర హోమ్‌శాఖ నిరాకరించింది. అదీ సరిగ్గా క్రిస్మస్ నాడు ఆ నిర్ణయం రావడం అనేక ప్రశ్నలకు తావిచ్చింది. కోల్‌కతా కేంద్రంగా నడిచే ఈ సేవాసంస్థకు సంబంధించి 'కొంత ప్రతికూల సమాచారం' గుర్తించినందు వల్లే లైసెన్స్‌ను పొడిగించబోమన్నామని ప్రభుత్వ అధికారులు సోమవారమిచ్చిన వివరణ. కానీ, తమకొచ్చిన సదరు 'ప్రతికూల సమాచారం' ఏమిటన్నది ప్రభుత్వం పెదవి విప్పకపోవడమే విచిత్రం. పారదర్శకత లేని ఈ సర్కారీ చర్యతో నేరుగా ఆ సంస్థల్లోని 22 వేల మంది రోగులకూ, ఉద్యోగులకూ ఆహారం, ఔషధాలు కరవయ్యాయి. అందుకే, తృణమూల్ కాంగ్రెస్ మొదలు కాంగ్రెస్ సహా రాజకీయ పక్షాలు మండిపడుతున్నాయి. కొన్నేళ్ళుగా ఎఫ్‌సీఆర్‌ఏ చట్టాలను కఠినతరం చేస్తూ, ఎన్జీఓలపైన ప్రభుత్వానికి బోలెడంత పెత్తనం కట్టబెడుతూ పాలకులు చేపడుతున్న చర్యలతో పలువురికి అనేక అనుమానాలూ వస్తున్నాయి. భారతదేశాన్ని స్వగృహంగా మార్చుకున్న జన్మతః అల్బేనియన్ క్రైస్తవ సన్యాసిని మదర్ థెరెసా 1950లో కలకత్తా వీధుల్లో స్థాపించిన సేవాసంస్థ ఎంఓసీ. సేవాతత్త్వంతో నోబెల్ శాంతి బహుమతి పొందిన ప్రేమజ్యోతిగా వెలిగిన ఆ 'భారతరత్న'ం పెట్టిన ఈ సంస్థ మానవతా దృష్టితో సుదీర్ఘకాలంగా ఎందరికో సేవలందిస్తూ, అంతర్జాతీయ ఖ్యాతి గడించింది. ఎన్నో ఏళ్ళుగా ఆ సంస్థకు విదేశీ విరాళాలు అందుతూనే ఉన్నాయి. వాటికి సంబంధించి ఏటా నివేదికలు సమర్పిస్తూనే ఉంది. ఒకవేళ ఆ సంస్థ గనక నిబంధనల్ని ఉల్లంఘిస్తే, చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిందే. తప్పు లేదు. కానీ, ముందుగా చేసిన ఆ తప్పులేమిటో, వాటి స్వభావమేమిటో కూడా ప్రభుత్వమే ప్రకటించాలి కదా! ఇప్పుడు అలా జరగకపోవడం ప్రధానంగా విమర్శకు కారణమైంది. అనాథలు, అభాగ్యులు, అంధులు, అంగవికలురు, అసహాయులైన వృద్ధులు, వరదలు కరవు కాటకాలు మహమ్మారి రోగాల బారిన పడ్డ వారిని కంటికి రెప్పలా కాపాడుకొనే పనిలో దాదాపు 139 దేశాల్లో ఎంఓసీ విస్తరించింది. అలాంటి సేవాసంస్థకు అశేష అభిమానులతో పాటు, బలవంతపు మత మార్పిడికీ, బాలికల అక్రమ రవాణాకూ పాల్పడుతోందని నిరాధార ఆరోపణలు చేసే సంప్రదాయవాద సంస్థల ఏజెంట్లూ అనేకులున్నారు. గుజరాత్‌లోని వడోదరాలో బాలికా కేంద్రంపై ఈ నెలలో కొందరిచ్చిన ఫిర్యాదు ఫలితమే తాజా చర్య అని లోపాయకారీగా అధికారుల మాట. ఆడిట్‌లో అవకతవకలని మరో మాట. అయితే, వాటిల్లో నిజం లేదని ఎంఓసీ ఖండిస్తోంది. 2016–17, 2018–19 మధ్య ఏటా రూ. 58 వేల కోట్లకు పైగా విదేశీ విరాళాలొచ్చాయని హోమ్ శాఖ డేటా. నిజానికి, గత ఏడేళ్ళలో మోదీ సర్కారు విదేశీ విరాళాల మూలాలను గుప్పెట బిగించింది. చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారంటూ, కొన్ని వందల ఎన్జీఓల ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సులను రద్దు చేసింది. ఎఫ్‌సీఆర్‌ఏలో గత ఏడాది సెప్టెంబర్‌లో కేంద్రం మరిన్ని మార్పులు చేసింది. ఎన్జీఓలకొచ్చే విదేశీ విరాళాలపై కత్తెర వేసేలా ప్రభుత్వానికి అదనపు అధికారాలూ వచ్చిపడ్డాయి. ఆ అధికారాన్ని అనేక మానవ హక్కుల బృందాలపై హోమ్ శాఖ ప్రయోగించడం, ఆ ఆదేశాల్లో కొన్నింటిని కోర్టులు కొట్టేయడం జరిగిన కథ. ఈ చట్టం కింద దేశంలో 22 వేలకు పైగా ఎన్జీఓలు నమోదు కాగా, వాటిలో కనీసం 10 – 15 శాతానికి మోదీ పాలనలో లైసెన్సు పొడిగింపులు దక్కబోవని నిపుణుల మాట. 'దేశ భద్రతకూ, ప్రజా ప్రయోజనాలకూ భంగకరమైన చర్యల'కు చెక్ పెట్టడం ఈ ఎఫ్‌సీఆర్‌ఏ ఉద్దేశం. మదర్ థెరెసా పెట్టిన సంస్థ అలాంటి పనేం చేసింది? ముందుగా షోకాజ్ నోటీసులివ్వాల్సి ఉన్నా, ఈ తాజా ఘటనలోనూ అలాంటివేవీ పాటించలేదు. అందుకే, అనేక ఎన్జీఓలకు ప్రభుత్వ చర్యలకు కారణాలేమిటో కూడా తెలియని పరిస్థితి. పైపెచ్చు, ప్రభుత్వంపై విమర్శనాత్మకంగా వ్యవహరిస్తున్న పౌర స్వేచ్ఛ, మానవ హక్కుల సంస్థలపై ఇలా వేటు ఎక్కువగా పడుతోందన్నది ఓ విశ్లేషణ. ఇటీవల ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, లాయర్స్ కలెక్టివ్, గ్రీన్‌పీస్ ఇండియా, ది ఫోర్డ్ ఫౌండేషన్ లాంటి ఎన్జీఓల విదేశీ విరాళాల లైసెన్సులు సస్పెండవడమో, రద్దు కావడమో అందుకు ఉదాహరణ.

ఒకపక్క దేశంలోని పలు రాష్ట్రాల్లో చర్చిలపైన దాడులు, మరోపక్క కర్ణాటకలో కొత్తగా పెట్టిన మతమార్పిడి వ్యతిరేక బిల్లు మైనారిటీల్లో ఆందోళన రేపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇలా ప్రసిద్ధ 'మిషనరీస్ ఆఫ్ ఛారిటీ'పై తీసుకున్న చర్య ఎలాంటి సంకేతమిస్తుంది? ఆహారం, విద్యే కాదు... ఆక్సిజన్ నుంచి ప్లాస్మా దాకా అనేకం ప్రభుత్వమే అందరికీ అందించలేని చోట ఇలాంటి సంస్థల సేవ నిరుపమానం. చట్టం సర్వోన్నతమైనదే. కానీ, దాన్ని సాకుగా తీసుకొని, నిరూపణ కాని సమాచారంతో మానవతావాద కృషికి గండికొట్టకూడదు. అలా చేస్తే అంతకన్నా నేరం, ఘోరం మరొకటి ఉండదు. ఇప్పుడిక ప్రజల్లోని అనుమానాల్ని పాలకులే పోగొట్టాలి. పౌర సమాజ సంస్థలను ఇరుకునపెట్టడానికి ప్రభుత్వం విదేశీ విరాళాల నియంత్రణ చట్టాన్ని వాటంగా వాడుకుంటోందనే భావనను తొలగించాలి. ఆ బాధ్యత ప్రభుత్వానిదీ, ప్రభువులదే!

## కశ్మీర్ లెక్క కరెక్టేనా?



కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) కమిషన్ ప్రతిపాదన అసంతృప్తి జ్వాలలను రగులుస్తున్నది. కేంద్రం నియమించిన డీలిమిటేషన్ కమిషన్ కొత్తగా జమ్మూలో ఆరు అసెంబ్లీ సీట్లు, కశ్మీర్‌లో ఒకటి ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించి, జనాభిప్రాయాన్ని కోరింది. ఈ ప్రతిపాదనలు బీజేపీకి రాజకీయ లబ్ధి చేకూర్చేవిగా ఉన్నాయనీ, జమ్మూ, కశ్మీర్‌ల మధ్య విభజన రేఖను గీసి వాటి మధ్య శత్రుత్వ భావం పెంచేలా ఉన్నాయనీ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవానికి 2011 జనాభా గణాంకాలను బట్టి చూస్తే... మొత్తం 90 సీట్లలో కశ్మీర్‌కు ప్రస్తుతం ఉన్న 46 స్థానాలను 51 స్థానాలకు, జమ్మూకు ప్రస్తుత 37 సీట్లను 39కి పెంచాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌లో ఉన్న రాజకీయ కేంద్రీకరణ, ఆధిపత్యంపై ఈ ప్రతిపాదన ఒక దాడి లాంటిది. 2019 ఆగస్టు 5న బీజేపీ నాయకత్వంలోని ప్రభుత్వం జమ్మూ కశ్మీర్ సాధికారతను తగ్గించడానికి ప్రారంభించిన చర్యల్లో ఇదొక భాగం అనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత జనాభా లెక్కల ప్రకారం, జమ్మూ జనాభా కన్నా కశ్మీర్ జనాభా 15 లక్షల మంది ఎక్కువగా ఉన్నప్పటికీ కశ్మీర్‌కు 1, జమ్మూకు 6 కొత్త నియోజక వర్గాలను ఏర్పాటు చేయాలనడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. జమ్మూ కశ్మీర్‌లో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) జరగాలనేది 1995 నుంచీ బీజేపీ ఎజెండాగా ఉంది. 2020 మార్చి 6న కేంద్ర ప్రభుత్వం జమ్మూకశ్మీర్‌లో నియోజక వర్గాల పునర్విభజన కోసం డీలిమిటేషన్ కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్ డిసెంబర్ 20న తన అసోసియేట్ సభ్యులైన ముగ్గురు నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపీలు, ఇద్దరు బీజేపీ ఎంపీలకు మొత్తం మీద ఆరు కొత్త నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనల గురించి చెప్పింది. తమ ప్రతి పాదనలపై డిసెంబర్ 31 లోపు ప్రతి స్పందించాలని కోరిందని ఎంపీలు పేర్కొన్నారు. కశ్మీర్‌కు మరిన్ని సీట్లు రావలసి ఉందనీ, ఈ ప్రతిపాదన తమకు ఏమాత్రం సమ్మతం కాదనీ ఎన్‌సీ ఎంపీ జస్టిస్ (రిటైర్డ్) హస్నైయిన్ మసూది అన్నారు. డీలిమిటేషన్ కమిషన్ ప్రతిపాదనతో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీలో జమ్మూ సీట్లు 37 నుంచి 43కు, కశ్మీర్ సీట్లు 46 నుంచి 47కు పెరుగుతాయి. జమ్మూలోని కథువా, సంబా, ఉధంపూర్, దోడ, కిష్త్వార్, రాజౌరీ జిల్లాల్లో ఒక్కో నియోజక వర్గాన్ని, కశ్మీర్ లోయలోని కుప్వారా జిల్లాలో ఒక నియోజకవర్గాన్ని అదనంగా ఏర్పాటు చేయాలని కమిషన్ ప్రతిపాదించింది. కథువా, సంబా, ఉధంపూర్ సెగ్మెంట్లలో హిందువులు అత్యధికంగా ఉన్నారు. జనాభా లెక్కల ప్రకారం కథువాలో 87.61 శాతం హిందూ జనాభా ఉంది. కాగా సంబాలో 86.33 శాతం, ఉధంపూర్‌లో 88.12 శాతం హిందువులు ఉన్నారు. కిష్త్వార్, దోరా, దజౌరీ జిల్లాల్లోనూ గణనీయంగా (37 శాతం నుంచి 45 శాతం) హిందువులు ఉన్నారు.

పునర్విభజన కథ ఇదీ...

అన్ని నియోజకవర్గాల్లో దాదాపు ఒకే పరిమాణంలో ఓటర్లు ఉండేలా చూసేందుకు డీలిమిటేషన్ చేపడతారు. చివరిసారి దేశంలో నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) 2002లో జరిగింది. జమ్మూ కశ్మీర్‌లో మాత్రం 1995లో రాష్ట్రపతి పాలన ఉన్న కాలంలో జరిగింది. దానికి ముందు 1993లో తాత్కాలిక ప్రాతిపదికన జగ్‌మోహన్ డీలిమిటేషన్ ప్రక్రియ నిర్వహించారు. అప్పట్లో 87 అసెంబ్లీ సీట్లు ఉండాలని ప్రతిపాదిం చారు. అయితే 2002లో ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వం 2026 వరకు డీలిమిటేషన్‌ను నిర్వహించడానికి వీల్లేకుండా రాష్ట్ర రాజ్యాంగాన్ని సవరించింది. కానీ 2008 నుంచి బీజేపీ డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. జమ్మూ ప్రాంతానికి అసెంబ్లీ స్థానాల్లో తగిన వాటా వచ్చేందుకు డీలిమిటేషన్ అవసరం ఉందని ఆ పార్టీ వాదిస్తూ వచ్చింది. జమ్మూ కశ్మీర్‌కు ఉన్న ప్రత్యేక ప్రతిపత్తిని రద్దుచేసిన అనంతరం 2020 మార్చి 6న నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపట్టడానికి కేంద్రం డీలిమిటేషన్ కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ నిర్వహించిన ఓ సమావేశం (2021, ఫిబ్రవరి)లో బీజేపీ నాయకులు జమ్మూలో డీలిమిటేషన్‌కు కేవలం జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకుండా అక్కడ ఉన్న భౌగోళిక పరిస్థితులనూ పరిగణనలోకి తీసు కోవాలని కమిషన్‌ను కోరారు. దీంతో జూన్‌లో కమిషన్ జమ్మూ కాశ్మీర్‌లో ఉన్న మొత్తం 20 జిల్లాల్లో ఉన్న భౌగోళిక పరిస్థితులు, జనాభా విస్తరణ, జనసాంద్రత, ప్రజల రాజకీయకాంక్షలు లేదా నియోజకవర్గాలకు సంబంధించిన ఆకాంక్షల సమాచారాన్ని సమర్పించాలని ఆయా జిల్లా కమిషనర్లకు ఆదేశాలు జారీ చేసింది. డిసెంబర్ 20 నాడు ముసాయిదా డీలిమిటేషన్ ప్రతిపాదనలను... కమిషన్ అనుబంధ సభ్యులైన జమ్మూ కాశ్మీర్ ఎంపీలు ఐదుగురికీ ఇచ్చి డిసెంబర్ 31 లోపు తమ అభిప్రాయాలు చెప్పాలని కోరింది. జమ్మూకు లభించాల్సినంత ప్రాతినిధ్యం లభించలేదనీ, అందు వల్ల నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలనీ ఎప్పటినుంచో బీజేపీ డిమాండ్ చేస్తూ వస్తోంది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ జమ్మూలో 25 స్థానాలు గెలుచుకుని చరిత్రలో మొదటిసారిగా సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామి అయింది. జమ్మూకు అసెంబ్లీలో తగిన ప్రాతి నిధ్యం లభించలేదంటున్న బీజేపీ వాదం సరికాదనే విమర్శా ఉంది. ఎందుకంటే గత డీలిమిటేషన్‌లో కూడా కశ్మీర్ లోయ కన్నా జమ్మూకే ఎక్కువ లాభం చేకూరింది. 1995లో జరిగిన నియోజక వర్గాల పునర్విభజనలో కశ్మీర్‌కు 46 సీట్లు కేటాయిస్తే, జమ్మూకు 37 స్థానాలు కేటాయించారు. అంటే మొత్తం రాష్ట్ర జనాభాలో 56.15 శాతం ఉన్న కశ్మీర్ జనాభాకు 55.42 శాతం ప్రాతినిధ్యం లభించిందన్నమాట. అదే సమయంలో 43.84 శాతం ఉన్న జమ్మూ ప్రజలకు 44.57 శాతం ప్రాతినిధ్యం లభించింది. అంతేకాక, అంతకుముందు 1957లో జమ్మూ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీట్లకు రెట్టింపు స్థానాలు జమ్మూకు లభించాయి. కాగా, కశ్మీర్‌కు మొత్తం మీద 3 సీట్లు పెరగగా, జమ్మూ సీట్లు 7 పెరిగాయి. 1957లో జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల నాటికి కశ్మీర్‌కు 43 స్థానాలు కేటాయించగా, జమ్మూకు 30 స్థానాలు కేటాయించారు. లద్దాఖ్‌కు 2 సీట్లు ఇచ్చారు. జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత లద్దాఖ్ ఇప్పుడు జమ్మూకశ్మీర్‌లో భాగం కాదన్న సంగతి తెలిసిందే. డీలిమిటేషన్ ప్రకియ అంతా ముస్లిం జనాభా అధికంగా ఉన్న రాష్ట్రంలో హిందూ ముఖ్యమంత్రిని ప్రతిష్ఠించాలన్న బీజేపీ 'కలల ప్రాజెక్టు'ను సాకారం చేయడానికే అని కశ్మీర్ లోయలో అధిక జనాభా భావిస్తోంది. 1947 నుంచి జమ్మూకశ్మీర్‌లో ఎన్నికైన ప్రభుత్వానికి ఒక్క గులాం నబీ ఆజాద్ తప్ప అందరూ కశ్మీర్ లోయకు చెందినవారే ముఖ్యమంత్రిగా నాయకత్వం వహించారు. డీలిమిటేషన్ కమిషన్ ప్రతిపాదన కశ్మీర్‌లోయను, జమ్మూను విభజించే ధోరణిలో ఉందని కశ్మీర్ రాజకీయ నాయకులు మండి పడుతున్నారు. "జమ్మూకశ్మీర్ డీలిమిటేషన్ కమిషన్ ముసాయిదా ప్రతిపాదన మాకు సమ్మతం కాదు. 2011 జనాభా లెక్కల ప్రకారం జమ్మూకు 6 జీట్లు, కశ్మీర్‌కు 1 స్థానం ఇవ్వడం న్యాయం కాద"ని మాజీ సీఎం, ఎన్‌సీ ఉపాధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా ట్వీట్ చేశారు. మరో మాజీ సీఎం, పీపుల్స్ డెమొక్రా టిక్ పార్టీ (పీడీపీ) అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ... "2019 ఆగస్టులో తీసుకున్న చట్టవిరుద్ధ, రాజ్యాంగ వ్యతిరేకమైన నిర్ణ యాన్ని చట్టబద్ధం చేసే ప్రభుత్వాన్ని జమ్మూ కశ్మీర్‌లో స్థాపించడమే అసలు గేమ్ ప్లాన్" అని వ్యాఖ్యానించారు. ఈ ప్రతిపాదన పూర్తిగా పక్షపాతంతో కూడుకుని ఉందని, కశ్మీర్‌లో ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్నవారికి ఇది ఒక షాక్ అని పీపుల్స్ కాన్ఫరెన్స్ చైర్మన్ సజాద్ ఘనీ విమర్శించారు. జస్టిస్ (రిటైర్డ్) రంజనా దేశాయ్ అధ్యక్షునిగా ఉన్న డీలిమిటేషన్ కమిషన్ విడుదల చేసిన ఒక ప్రకటనలో... మొత్తం 20 జిల్లాలను 30 కేటగిరీలుగా విభజించి, కష్టతరమైన భౌగోళిక పరిస్థితులు, ఇతర దేశాల సరిహద్దుల్లో జీవించడం వంటి విషయాలను దృష్టిలో ఉంచు కుని అదనపు నియోజకవర్గాలను కేటాయించామని తెలియజేసింది. అలాగే జనాభా ప్రాతిపదికన మొదటిసారిగా మొత్తం 90 సీట్లలో 9 సీట్లు ఎస్టీలకు, 7 సీట్లు ఎస్సీలకు కేటాయించాలని ప్రతిపాదించామని కమిషన్ తెలిపింది. వాస్తవానికి 2011 జనాభా గణాంకాలను చూస్తే మొత్తం 90 సీట్లలో కశ్మీర్‌కు ప్రస్తుతం ఉన్న 46 స్థానాలను 51 స్థానాలకు, జమ్మూకు ప్రస్తుత 37 సీట్లను 39కి పెంచాల్సి ఉంది.

## పరిశోధనలో ఆయన ఘనాపాఠి

ననుమాస స్వామి అనగానే గుర్తొచ్చేవి కుల పురాణాలు. ఎన్నో కులాల పుట్టుపూర్వోత్తరాలను ఆయన జానపద గ్యాథల ఆధారంగా తెలియజేశారు. ముఖ్యంగా వృత్తి పురాణాలపై ఆయన చేసిన పరిశోధన పండితుల ప్రశంసలను అందుకుంది. అలాగే ఆయన అనేక ఉద్యమ గీతాలను అందించి తెలంగాణ ఉద్యమానికి ఊపును తీసుకొచ్చారు. 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, అరెస్టయి వరంగల్ సెంట్రల్ జైలులో శిక్షను అనుభవించిన యోధుడు ననుమాసస్వామి (నమామి). అప్పటినుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు తన భుజానెత్తిన తెలంగాణ జెండాను దించలేదు. 2013లో తెలంగాణ పోరాట యోధుల సంఘాన్ని స్థాపించారు. సోనియా గాంధీ, సుష్మా స్వరాజ్, శరద్ యాదవ్, ఏబీ బర్ధన్ లాంటి నాయకులకు విజ్ఞా పన పత్రాలను అందించారు. 1969లోనే గాదు, 2001 నుండి తెలంగాణా ఉద్యమ గీతాలను రాసి పాడి తొలి తెలంగాణ ఉద్యమ వాగ్గేయ కారుడు అనిపించుకొన్నారు. 1969 లోనే ఉద్యమగీతాలు 'అయ్యయ్యో బ్రహ్మయ్య అన్యాయం చేశావేమయ్యా' లాంటి పాటతోపాటు మరో ఏడు పాటలను రాశారు. 2001లో తెరాస ఆవిర్భావసభ సందర్భంగా కూడా నాలుగు పాటలు రాసి 1969 నాటి ఉద్యమ స్ఫూర్తిని చాటారు. నిరక్షరాస్యుల కుటుంబంలో పుట్టిన ననుమాస స్వామి మూడు డాక్టరేట్లు, ఒక ఎం.ఫిల్ పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూనే 1990లో 'తెలుగు పరిశోధన' పత్రికను స్థాపించి, పరిశోధనలను పదునెక్కించారు. ఎంతోమంది పరిశోధక విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఆయన పర్యవేక్షణలో 21 మంది పరి శోధకులు పీహెచ్డీ పట్టాలనూ, తొమ్మండుగురు ఎం.ఫిల్ పట్టా లనూ సాధించారు. వృత్తి పురాణాల పరిశోధన కోసం ఆయన ఉభయ తెలుగురాష్ట్రాల్లో గ్రామగ్రామాన తిరిగి 14 చిత్రపటం కథా ప్రదర్శనలను, 34 వృత్తి కథా ప్రదర్శనలను వీడియో రూపంలో సేకరించారు. మడేల్, నాయీ, ముదిరాజ్, గౌడ పటంకథలతో సహా 12 పుస్తకాలను ప్రచురించారు. జానపద పురాణాలు, కుల పురాణం పేరుతో వివిధ పత్రికల్లో విస్తారంగా కాలమ్స్ రాశారు. ఇవి కొన్ని ఏళ్ల తరబడి కూడా కొనసాగాయి. వృత్తి దేవతలు పేరిట ఎస్వీ భక్తి చానల్లో ధారావాహిక నిర్వహించారు. 'ఊసెత్తుతే చాలు ఉలిక్కిపడే పురాణాలు' అంశం మీద 13 గంటలు ధారాళంగా ఉపన్యసించి 'వండర్ బుక్ ఆఫ్ రికార్డ్' (2015)లోకి ఎక్కారు. అమెరికా, శ్రీలంక, యూకే



లాంటి దేశాల్లో జరిగిన సదస్సులలో పాల్గొని, పరిశోధన పత్రాలను సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు అధ్యా పక సంఘంలో 1995 నుండి 2011 దాకా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసి యూనివర్సిటీ అనుబంధ కళాశాలల్లో అన్నింటా తెలుగు భోధన ఉండాలని ఉద్యమించి ప్రగతిని సాధించారు. 2011లో 'భాషా పరిరక్షణ సమితి'ని స్థాపించి మౌలానా ఆజాద్ నేషనల్ యూనివర్సిటీలో, అంతర్జాతీయ యూనివర్సిటీలో తెలుగు శాఖలను ఏర్పాటు చేయించేందుకు చొరవ తీసుకున్నారు.

# పని భారంతో మానసిక ఆందోళన

## జెఏసి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 03 జనవరి ప్రజాపాలన : పని భారంతో ఐకేపి సిబ్బంది మానసిక ఆందోళన చెందుతున్నారని ఐకేపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డిఆర్డిఓ కార్యాలయం ప్రాంగణంలో దివ్యాంగుడు లక్ష్మయ్య చిత్ర పటానికి ఐకేపి సిబ్బంది పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఐకేపీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ దివ్యాంగుడు లక్ష్మయ్య పనిభారంతో కారణంగా మృతి చెందాడని అన్నారు. ఐకేపి సిబ్బందికి అదనపు పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఐకేపి శాఖ పనులే కాకుండా ఇతర శాఖల పనులు కూడా అప్పజెప్పడంతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు నిర్విరామంగా పనులు చేయడం వలన ఐకేపి సిబ్బంది అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు అపరిమిత పనులను బలవంతంగా అప్పజెప్పి పూర్తి చేయిస్తున్నారని విమర్శించారు. అప్పజెప్పిన పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయకపోతే బెదిరింపులే కాకుండా ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరిస్తున్నారని పేర్కొన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరీ చేయిస్తున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుమారు 12 గంటలు పని చేసినా సమయానికి నెలవారీ జీతాలు సక్రమంగా రావని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సెలవు దినాలలో కూడా డిఆర్డిఓ జిల్లా అధికారులు పనులు చేయించడం దారుణమని విమర్శించారు. ఈ పని భారంతో భార్యాపిల్లల బాగోగులను చూసుకోలేక పోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణ గ్రహీతలు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించకపోతే ఐకేపి సిబ్బందిని బాధ్యులుగా చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. అదనపు పనులతో ఐకేపి మహిళా సిబ్బంది ఆలస్యంగా ఇండ్లకు చేరుకోవడంతో భర్తలతో తీవ్ర మనస్పర్ధలు వస్తున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో కోశాధికారి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ప్రభు, మధుకర్, శోభ, లలిత, మంజులవాణి, బందెప్ప, సురేష్, రాంచందర్ తదితర ఐకేపి సిబ్బంది పాల్గొన్నారు.

## బోనకల్ మండలం లో పర్యటించిన కలెక్టర్ గౌతమ్



బోనకల్, జనవరి 3 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండలం లో కలెక్టర్ గౌతమ్ పలు గ్రామాల్లో పర్యటించి పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించడం జరిగింది. మొదటగా చిరునోముల గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి ఇంత గొప్పగా పల్లె ప్రకృతి వనాన్ని తయారు చేసిన గ్రామ సర్పంచ్ ములకారపు రవిని కలెక్టర్ గౌతం అభినందించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు అధికారులతో రివ్యూ మీటింగ్ జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ మండలంలో ఉన్న వివిధ గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాన్ని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సుందరంగా తీర్చి దిద్దాలని అన్నారు. అదే విధంగా మండల పరిషత్ కార్యాలయంలో బోనకల్ మండల ఎంపీపీ కంకణాల సౌభాగ్యం కలెక్టర్ గౌతమ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, మండల ఎంపిడిఓ శ్రీదేవి, మండల తాసిల్దార్ రావూరి రాధిక, ఈవో ఆర్ డి శ్రీనివాస్ రెడ్డి ,మండలంలోని వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



## కె.వి.ఆర్ హాస్పటల్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మధిర జనవరి 3 ప్రజాపాలన ప్రతినిధి :లిమధిర మున్సిపాలిటీ పరిధిలోస్థానిక కె వి ఆర్ హాస్పిటల్ నందు డా కోట రాంబాబు అధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారులి.ముందుగా డా రాంబాబు సావిత్రి భాయి పూలే గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డా రాంబాబు మాట్లాడుతూసమాజంలోని అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి, మహిళా విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే , ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మిన ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే గారని, ఆడపిల్లల చదువుకోసం వారు నిరంతరం కృషి చేశారని వారు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మారపాక బాబు రావు ,నంద్రు శ్రీను ,గుండ్ల రత్నబాబు హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మల్లవరపు వరలక్ష్మికి నివాళులు అర్పించిన తెరాస నాయకులు



మధిర జనవరి 3 ప్రజా ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మున్సిపాలిటీ వర్కర్ మల్లవరపు వెంకయ్య సతీమణి మల్లవరపు వరలక్ష్మి దశ దిన కర్మ కు హాజరై, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానివాళులు అర్పించడం జరిగిందిఅనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తొగరు ఓంకార్, పట్టణ కా.ని. కార్యదర్శి మేడికొండ కిరణ్, బాలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో రెట్టింపు ఉత్సాహంతో పనులు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 03 జనవరి ప్రజా పాలన : జిల్లాలో అధికారులు అందరు గత సంవత్సరము లక్ష్యం మేరకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారని, కొత్త సంవత్సరంలో కూడా రెట్టింపు స్ఫూర్తితో పనులు చేపట్టి జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ నిఖిల ఆకాంక్షించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నూతన సంవత్సరం -2022 సందర్బంగా జిల్లా కలెక్టర్ను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చేసిన జిల్లా అధికారులు, తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బందికి జిల్లా కలెక్టర్ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం కోవిడ్ కష్ట కాలంలో అధికారులు అందరు మంచి సేవలందించి ప్రభుత్వం చేపట్టిన రైతు వేదికలు, వైకుంఠ దామాలు, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు లాంటి పనులను సకాలంలో పూర్తి చేసినందుకు ప్రశంసించారు. ప్రస్తుతం కోవిడ్, ఓమిక్రాన్ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందుతున్నందున అధికారులందరు కోవిడ్ నిబంధనలతో పాటు అన్ని ముందు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యంగా, సురక్షితంగా ఉండి గత సంవత్సరం కన్న ఎక్కువ ఉత్సాహంతో మంచి సేవలు అందించాలన్నారు. అధికారులు, ఉద్యోగులు అందరు తప్పకుండా వాక్సినేషన్ చేయించుకోవాలని సూచించారు. అంతకు ముందు తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ వారు ముద్రించిన డైరీ, క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు మోతిలాల్, చంద్రయ్యలతో పాటు అందరు జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతియువత స్వశక్తితో ఎదగాలి: మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత,వైస్ చైర్ పర్సన్ విద్యాలత, కమిషనర్ రమాదేవి



మధిర జనవరి 3 ప్రజా పాలన ప్రతినిధి :. మధిర పట్టణం లో ఆజాద్ రోడ్ నందు ప్రజా వైద్య శాల దగ్గర లో అన్న దేవర నాగాచారి షాపింగ్ కాంప్లెక్స్ నందు దెందుకూరుకు చెందిన సీనియర్ బార్బర్ అధిమూలం వెంకటేష్ వెంకీ) తన స్వంత ఖర్చులతో హెయిర్ పోర్ట్ %ఖుఅతీ జూశీతీ% అనే నూతన బార్బర్ షాప్ ఏర్పాటు చేసుకోగా ఈ షాప్ ను వారి చేతులు మీదుగా ఈ రోజు ఉదయం ప్రారంభించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అత్యంత ఖరీదు ఐన వస్తువులతో %ఖ్ఖుఅతీ జూశీతీ% షాప్ వెంకీ స్వంతగా పెట్టు కొని తెలంగాణ బీసీ కార్పొరేషన్ లో గత %శీ%లో వృత్తి విద్య లో ప్రత్యేక బార్బర్ కోర్స్ పూర్తి చేసి ఈ షాప్ ద్వారా మరో నలుగురు కి ఉపాధి కల్పించటం వెంకీ అభినందనీయుడు అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో ముందుగా కేరళ భీషప్ ట్రైనర్ ఫాదర్ తాళ్ళూరి బాలరాజు మైలవరం దైవ ప్రార్ధన చేయగా పెద్దలు చైర్మన్ మొండితోక లత,విద్యాలత, రమాదేవి గార్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో మధిర నాయి బ్రాహ్మణ సంఘం పెద్దలుకె సత్యనారాయణ అధిములం గోవర్ధన్ విశ్వ నాదం వెంకటనారాయణ పుల్లారావు శ్యామ్ సోని బ్రదర్ ఇతర బంధు మిత్రులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడి


**ఆరుగురు అరెస్ట్.. నలుగురు పరారీ..**
**36,200 నగదు స్వాధీనం**



ఎర్రుపాలెం డిసెంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామ శివారు లో ఓ పత్తి చేను వద్ద ఆదివారం రాత్రి పేకాట స్థావరంపై ఎర్రుపాలెం పోలీసులు దాడి చేసి 6 గురిని పట్టుకున్న ఘటన న చోటుచేసుకుంది. ఎర్రుపాలెం ఎస్ఐ మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం ముందస్తు సమాచారం మేరకు దాడి చేయడంతో మొత్తం10 మంది పేకాట ఆడుతున్న వ్యక్తు లు ఉన్నట్లు, వారిలో ఆరుగురి ని అరెస్టు చేసినట్లు, నలుగురు పరారీలో ఉన్నట్లు, వారివద్ద నుండి రూపాయలు 36,200 నగదు, నాలుగు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో ఎర్రుపాలెం కానిస్టేబుల్ ప్రకాష్, రుషి, నాగా, హెూంగార్డు సాంబ లు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## జిల్లా స్థాయి జాతీయ యువజనోత్సవాలు రద్దు

**జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంత్ రావు**



వికారాబాద్ బ్యూరో 03 జనవరి ప్రజా పాలన : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కరోనా నియంత్రణలో భాగంగా, ఈ నెల 5 న స్థానిక అంబేద్కర్ భావనములులో నిర్వహించాల్సిన జిల్లా స్థాయి జాతీయ యువజనోత్సవలు – 2022 ను రద్దు చేస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి హన్మంత్ రావు ఒక ప్రకటనలో తెలియజేసినారు. ఇట్టి విషయం ప్రజలు గుర్తించాలని సూచించనైనది.

## విద్యార్థులు సావిత్రిభాయ్ పూలే ను ఆదర్శంనంగా తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



మంచిర్యాల బ్యూరో, జనవరి03, ప్రజాపాలన :విద్యార్థులు సావిత్రిభాయ్ పూలే ను ఆదర్శంనంగా తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ అన్నారు. సోమవారం వేమనపల్లి మండలం లోని నిల్వాయి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల లో ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో సావిత్రి భాయ్ పూలే 191 వ జయంతిని విద్యార్థులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన సావిత్రి భాయ్ పూలే తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్ట మొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు దుండిగల అనిల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి మల్లారెడ్డి



మేడిపల్లి, జనవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో తయారు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఆవిష్కరించారు. సోమవారం నాడు మంత్రి కార్యాలయంలో మంత్రి మల్లారెడ్డి చేతులమీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పీర్జాదిగూడ కార్పొరేషన్ అభివృద్ధిలో దూసుకుపోతున్న డివిజన్ 16వ డివిజన్ అని, సుమారుగా 25లక్షల రూపాయలతో డివిజన్ ప్రజల కోసం స్థానిక కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ తన సొంత నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్పొరేటర్ డివిజన్ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రతి నిమిషం ఆలోచించి, ప్రజల పట్ల వారి ఆరోగ్యం, అభివృద్ధి కోసం ప్రతి నిమిషం పాటుపడతారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ తెరాస పార్టీ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డి, 16వ డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు చందన, శంకర్ నగర్ కాలనీ అధ్యక్షుడు బండి శ్రీరాములు గౌడ్, గణేష్ నగర్ కాలనీ అధ్యక్షుడు రమేష్ గౌడ్జ శ్రీ పాద అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, ఆర్టీసీ కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ యాదవ్, గణేష్ నగర్ జనరల్ సెక్రటరీ జగన్మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు లక్ష్మణ్ గౌడ్, నరసింహారావు, భాస్కర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కార్యాలయం టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



మధిరజనవరి 3 ప్రజాపాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో టి ఆర్ ఎస్ కార్యాలయంలో టి ఆర్ ఎస్ నాయకుల్ను ఘనంగా సన్మానంం వేడుకలుఉపాధ్యాయుని, సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా మధిర పట్టణంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టౌన్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సావిత్రిబాయి పోలె జయంతి ఏర్పాటు చేసిన చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటు పడిన మహిళ చైతన్య మూర్తి అని అలానే సమాజంలో ఉన్న రుగ్మతలు రూపుమాపేందుకు ఆమె చేసిన విశేషకృషినికొనియాడారు.అనంతరం ఉపాధ్యాయ వృత్తి లో సేవలు అందించిన పలువురిని మున్సిపల్ చైర్మన్ లత వైస్ చైర్మన్ విద్యా లత ఎంపీపీ లత ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు రావూరు శ్రీను కనుమూరు వెంకటేశ్వరరావు సొసైటీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరరావు చావా వేణు అప్పారావు వెంకన్న మాధవి రమేష్ వార్డ్ కౌన్సిలర్ లు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నిహార్ ల్యాబ్ అధినేత పెళ్లిరోజుసందర్భంగామానసిక దివ్యాంగుల మధ్యపెళ్లి రోజు వేడుకలు అన్నదాన వితరణ



మధిర జనవరి 3 ప్రజాపాలన ప్రతినిధిమధిర మున్సిపాలిటీ పరిధిలో నిహార్ ల్యాబ్ అధినేత శ్రీనివాసరావు పెళ్లి రోజు సందర్భంగా మధిరలో డాక్టర్ వసంతమ్మగారి సేవా సదనం మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలల్లో లినిహార్ ల్యాబ్ అధినేత అరిగెల శ్రీనివాస్ త్రివేణిలి పెళ్లి రోజు సందర్భంగా కేక్ అండ్ స్వీట్స్ పంచి వేడుక చేసుకున్నారుఅనంతరం ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నా పెళ్లి రోజు సందర్భంగా మానసిక వికలాంగుల ఆశ్రమం లో పెళ్లి రోజు సందర్భంగా కేక్ కట్ చేసి వారితో స్వీట్లు అందుకని అన్నదాన కార్యక్రమం జరిపి అన్నం పరబ్రహ్మ స్వరూపం ఏం తో కలిపి కార్యక్రమం చేసుకోవటం నాకు నా కుటుంబానికి ద్వారా ఆశీస్సులు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో కుమార్ సిబ్బంది పాల్గొన్నారు

## రేపు టీయూడబ్ల్యూజే ఐజేయూ మహాసభ

వికారాబాద్ బ్యూరో 03 జనవరి ప్రజాపాలన : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయు) వికారాబాద్ జిల్లా మహాసభ ఈనెల 5 తేదీన బుధవారం ఉదయం 10-30 గంటలకు శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.శ్రీనివాసచారి, కొత్తపల్లి శ్రీధర్ లు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో పాటు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, రాష్ట్ర కోశాధికారి మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొంటారని చెప్పారు. జిల్లాలోని జర్నలిస్టులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. అనంతరం టీయూడబ్ల్యూజే (ఐజేయు) వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

# బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



వైరా, జనవరి 02 : భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో లో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గారిని అక్రమ అరెస్ట్ నిర్బంధంపై ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షుడు గళ్ళ సత్యనారాయణ గారి పిలుపు మేరకు తల్లాడ లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ముఖ్యమంత్రి దిష్టి బొమ్మని శవయాత్ర నిర్వహిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేయడం జరిగినది. అనంతరం దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహిస్తుంటే పోలీసులు అడ్డొచ్చి అక్రమంగా అరెస్టు చేసినారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకట రామారావు జిల్లా నాయకుడు బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగస్తులు బదిలీ ప్రక్రియ 317 జీవో ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ సవరణ కోసం రాష్ట్ర అధ్యక్షుడు కరోన నిబంధనలకు లోబడి కరీంనగర్ లో తన సొంత ఆఫీస్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. పోలీసు వారు అక్రమంగా గోడలు పగలకొట్టి గ్యాస్ కట్టర్లతో గేట్లు కట్ చేసి అతి భయానకంగా అక్కడ ఉన్న బీజేపీ నాయకుల పై కార్యకర్తలపై వాటర్ పంపు చేస్తూ, లాఠీఛార్జి చేసి దీక్షను భగ్నం చేయాలనే దుర్బుద్ధితో బండి సంజయ్ గారిని అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతును నొక్కి వేయాలని చూస్తున్న ముఖ్యమంత్రికి త్వరలోనే తగిన శాస్తి జరుగుతుందని అన్నారు. నిన్న కల్లూరు మండలం లో రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ బహిరంగ సభ వేలాది మందితో పెడితే కరోనా రాధా, కేటీఆర్ సిరిసిల్ల లో సభలో పెడితే కరోనా రాధా, స్వపక్షానికి ఒక నీతి విపక్షాలకు ఒక నీతి ఉంటుందా అని ప్రశ్నించారు, ఈ నియంతృత్వ పోకడలు నైజాం పాలనను తలపిస్తుందని వారు అన్నారు. ఇది పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఇది ప్రజాస్వామ్యానికే తలవంపులు అని అన్నారు, ఈ అక్రమ నిర్బంధాలు బిజెపి ఎదుగుదలను ఆపలేరని అన్నారు అరెస్టు చేసిన రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గారిని బేషరతుగా విడుదల చేయాలని తక్షణమే వివాదాస్పదమైన ఉద్యోగుల బదిలీ విషయంలో ప్రవేశపెట్టిన 317 జీ ఓ సవరించాలని లేనియెడల ఆందోళనలు తీవ్రరూపం దాలుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరెస్టయినవారిలో మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు జిల్లా సహకార సంఘం సెల్ కన్వీనర్ బాలాజీ నాయక్ జిల్లా నాయకులు కిన్నెర తిరుమలయ్య మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాడవల్లి నాగేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి యద్దనపూడి శ్రీనివాస్ గాదేకృష్ణారావు మండల దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి తాళ్లకరుణాకర్ నాయకులు ఆపతి పుల్లారావు పులగర పిచ్చయ్య కొమ్మినేని రామారావు పాల్గొన్నారు.





## 15 ఏళ్లు దాటిన పిల్లలకు నేటి నుంచి వ్యాక్సినేషన్...

ఎర్రుపాలెం డిసెంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని బనిగండ్లపాడు ప్రభుత్వ ఆసుపత్రి నందు సోమవారం 15 ఏళ్ల నుంచి 18 లోపువారికి కొవిడ్ టీకా పంపిణీ కార్యక్రమాన్ని మండల ఎంపిపి దేవరకొండ శిరీష, మండల ఎండిఓ వీడి వో అశోక్ కుమార్, మండల ఎస్సై మేడా ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం 15 ఏళ్ల నుంచి 18 లోపు ఉన్న వారికి కరోనా టీకాలు వేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 15 ఏళ్ల నుంచి పైబడినవారు కరోనా వ్యాక్సిన్ టీకాను వేయించుకోవాలని, కోవిడ్ నుంచి రక్షణ కొరకు పిల్లలందరూ ప్రభుత్వం అందించిన ఈ కోవిడ్ టీకా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించి తప్పనిసరిగా కోవిడ్ టీకాని వేయించాలని, కరోనా ని కొంతవరకు నిర్మూలించవచ్చని, ఇప్పుడున్న పరిస్థితుల్లో కరోనా మళ్ళీ వ్యాపిస్తుందని విధిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గోపవరం సొసైటీ చైర్మన్ శీలం అక్కి రెడ్డి, ఎన్నం సత్య నారాయణ రెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ రాజు, వెంకటేష్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, దేవరకొండ చిరంజీవి,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## 24 సార్లు రక్తదానం చేసిన ప్రాణదాత రాధాకృష్ణ

కాగజ్ నగర్, జనవరి 3, ప్రజా పాలన ప్రతినిధి : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని విజేత హాస్పిటల్ లో సోమవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రక్తదాన శిబిరమును సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో స్థానిక విజేత హాస్పటల్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ రక్తదాన శిబిరాన్ని ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. 50 మంది వరకు యువకులు రక్తదానం చేశారు. కాగా బట్టుపల్లి గ్రామానికి చెందిన పిప్పిరి రాధాకృష్ణ (జీఎన్ఎం) అనే యువకుడు ఈ రోజుతో 24 సార్లు రక్తదానం చేసి యువకులందరికీ స్ఫూర్తిగా నిలిచాడు. ఈ కార్యక్రమంలో చిల్డ్రెన్స్ స్పెషలిస్ట్ డా. విద్యాసాగర్, రిటైర్డ్ మిలిటరీ జవాన్లు, రక్తదాతలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద పిల్లలకు కొరోనా టీకాలు మొదలు: డా వెంకటేష్ డా.శశిధర్



మధిర జనవరి మూడు ప్రజా పాలన ప్రతినిధి : మధిర మండలంం గ్రామపంచాయతీ రూరల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున పిహెచ్సి దెందుకూరు నందు డా వెంకటేష్ డా శశిధర్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాల నుండి మొదలు కొని 18సంవత్సరం లో పు పిల్లల కు కోవిడ్ వాక్సిన్ మొదలైనది. ఈ కార్యక్రమం లో పిహెచ్సి పరిధిలో ఉన్న పైన తెలిపిన వయసు వారికీ ఆన్లైన్ చేసి కోవాక్సిన్ టీకా వేశారు. ఈ సందర్బంగా డా శశి ధర్ మాట్లాడుతూ పిహెచ్సి పరిది లో ఉన్న సబ్ సెంటర్లు పరిధిలో గ్రామ %శీ%లో 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల పిల్లలను గుర్తించి పిహెచ్సి కి రప్పించి వారికీ పారా మెడికల్ సిబ్బంది ద్వారా డాక్టర్ సమక్షంలో కావాక్సిన్ టీకా వేస్తామని ఈ రోజు దెందుకూరు ఖమ్మం పా డు గ్రామాల్లో ఉన్న పిల్లల కు వేస్తున్నాం అని డైలీ ఈ వాక్సిన్ కోన సాగు తున్నది అని వైద్యులు చెప్పారు. ఎవరైనా పిల్లలు ఇంటి వద్ద కుక్క కాటు, టీటీ ఇంజక్షన్ మరియు టైఫాయిడ్ ఇంజిక్షన్ చేయుంచు కుంటే ముందు గా వైద్య సిబ్బంది కి తెలియచేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యపరి వేక్ష కులు ఆర్ సుబ్బలక్ష్మి, లంకా కొండయ్య ఎఎన్ఎమ్ లో వి విజయకుమారి భారతి మత ఎఎన్ఎమ్ రాజేశ్వరి సునీల ఆరుణ స్టాఫ్ నర్స్ రజని సృజన,వినీలా హెచ్ఎ లు శ్రీను నాగేశ్వరావు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



ఇబ్రహీంపట్నం, జనవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని వర్ష కొండ గ్రామంలో స్త్రీల విద్య అభివృద్ధి కృషిచేసిన మొట్ట మొదటి ఉపాధ్యురాలు, సావిత్రి భాయి పూలే జయంతి ఉత్సవాలు పాఠశాలలో ఆవరణలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అద్విత బిర్యాని పాయింట్ ఆధ్వర్యంలో తాండ్ర విజయ్ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు వంద నోట్ బుక్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ హెడ్ మాస్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి బహుజన నాయకులు గుజ్జరి ప్రకాష్,గోపి, కిషోర్ గంగాధర్,నరేష్, విజయ్,మోర్తాడ్ ప్రశాంత్,శ్రీను,బాలు, తాండ్ర విజయ్ రాజేందర్, అంబేద్కర్ సంఘ సభ్యులు మరియు హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మధిరలోని దాతల సహకారంతో శివాలయంలో 3 లక్షల వితరణ



మధిర జనవరి 3 ప్రజా పాలన ప్రతినిధి : మధిర లోని శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవస్థానం శివాలయం ఆవరణంలో భక్తులు రాత్రి నిద్ర చేసేందుకు గాను నూతనముగా నిర్మించతలపెట్టిన గది నిర్మాణానికి రూ. 3 లక్షల రూపాయల వితరణ ను మధిర పట్టణమునకు చెందిన కంభంపాటి రాజశేఖర్ బాబు రాజు టీచర్, ధర్మపత్ని సుధారాణి, కుమారులు అరుహ్యా, హసీత్ లు సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ మధిర పట్టణంలోని శివాలయంలో పలు అభివృద్ధి నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. దాతలు భూరి విరాళాలు ఇచ్చి ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ రాయప్రోలు సత్యనారాయణ శర్మ, జూనియర్ అసిస్టెంట్ రాధ లు పాల్గొన్నారు.

## రైతు బజార్ ను సందర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, జనవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణంలోని రైతు బజార్ ను సోమవారం ఉదయం 5 గంటలకు సందర్శించి, ఫిష్ మార్కెట్ అభివృద్ధి పనులను, ఇటీవల నూతనంగా నిర్మించిన షేడ్ ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆదేశించినారు. అనంతరం రైతులతో కాసేపు ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకోగా మార్కెట్ వసతులపై రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, కౌన్సిలర్లు బొద్ల జగదీష్, కప్పల శ్రీకాంత్, నాయకులు భోగ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభించిన మునిసిపల్ చైర్మైన్



బెల్లంపల్లి , జనవరి 3, ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలోని కెమికల్,షంశీర్ నగర్ లలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 15-18 సంవత్సరాల వయసు వారికి సోమవారం నాడు వాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సూచనల మేరకు పట్టణంలోని 15-18 సంవత్సరాల వయస్సు గల వారు ప్రతీ ఒక్కరూ వాక్సిన్ వేసుకునే విధంగా విద్యాలయాల్లో అధ్యాపకులు మరియు వార్డ్ ల్లో కౌన్సిల్ సభ్యులు, యువతీ,యువకులకు అవగాహన కల్పించాలని బెల్లంపల్లి పట్టణ లో ప్రతి ఒక్కరూ కరోనా వ్యాక్సిన్ వేయించుకొని కరోణ రహిత బెల్లంపల్లి గా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ తో పాటు పట్టణ కౌన్సిల్ సభ్యులు గెల్లి రాయలింగు , అప్సర్,కొమ్ముల సురేష్ , దామెర శ్రీనివాస్ , బండి ప్రభాకర్ ,తెరాస నాయకులు సముద్రాల మురళి ,నెల్లి రమేష్ , మున్సిపల్ కమిషనర్ జంపాల రజిత, ప్రభుత్వ వైద్య సిబ్బంది,తెరాస కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా గా వేడుకలు: జెడ్.పి.టి.సి బి. సుధారాణి రామస్వామి




వెల్గటూర్, జనవరి 03 (ప్రజాపాలన ప్రతినిధి ): వెల్గటూర్ జెడ్పిటిసి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా సోమవారం వెల్గటూర్ జెడ్పిటిసి బీ సుధారాణి రామస్వామి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసులోనే 50 పాఠశాలలు స్థాపించి ఉచితంగా విద్య అందించిన మహోన్నత వ్యక్తి విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి విద్యార్థులకు విద్యనందించే బృహత్తరమైన పథకం ఏర్పాటుచేసిన ఆమె పూలే గొప్ప వ్యక్తి అని ఆమె తెలిపారు. సావిత్రిబాయి విశేష కృషికి గుర్తింపుగా అందరం ఆమె జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందం ఇయ్యమని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎంపిటిసి పెద్దూరి హారిక భరత్ కుమార్, తె.రా.స ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ఉపాధ్యక్షులు డాక్టర్ జగదీష్, ద్యావనపల్లి రాజయ్య, తెరాస మహిళా విభాగం మరియు మండల విద్యాధికారి బత్తుల భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## బారెపల్లి ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




బెల్లంపల్లి: జనవరి 3 ప్రజా పాలన ప్రతినిధి: భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని, సమాజ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను సోమవారం నాడు తాండూరు మండలం బారెపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, ఉపాధ్యాయుడు రామకృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో స్త్రీలకు చదివే లేని సమయంలో సావిత్రిబాయి పూలే ముందుకు వచ్చి భర్త జ్యోతిబాపూలే సహకారంతో మహిళల కొరకు పాఠశాలను ఏర్పాటు చేసి ఎంతో కృషి చేశారని, సావిత్రిబాయి పూలేను ఈ సందర్భంగా కొనియాడారు. ఆమె కృషి కారణంగానే నేడు బాలికలకు చదువు అందుతుందని, ఆమె ఆశయ సాధనకు ప్రజల్లో అక్షరాస్యత కోసం అందరం ఇంకా ఎక్కువ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలబాలికలు బాగా చదువుకొని వారు అభివృద్ధి చెంది, దేశ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బారెపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.రాజేశ్వరి, ఉపాధ్యాయుడు రామకృష్ణ, విద్యార్థులు, స్థానికులు, పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నండ్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## కొన్ని గుర్తులు

1995లో అనుకుంటాను ఓ సందర్భంలో రావిపూడి వెంకటాద్రితో చర్చిస్తూ, 'సైకిల్‌కు భాగాలు కారణమా?, భాగాలకు సైకిల్ కారణమా? అంటూ మూడు రోజులు ఇరుపక్షాలు వాడిగా, వేడిగా చర్చించుకున్నారు. రావిపూడి వెంకటాద్రి సైకిల్‌కు బాగాలు కారణమే, బాగాలకు సైకిల్ కారణమే అంటూ తన హేతువాదాన్ని వినిపిస్తూ ఓడిపోయాడు. ఈ చర్చనంతా పుట్టా సురేంద్రబాబు పత్రికలో అచ్చు వేశాడు.

జీవితంలో ఏ అనుభవం వృధా పోదు. వయస్సు, అనుభవం పెరుగుతున్న కొద్దీ వేమన పద్యాలు, సుమతి పద్యాలు కూడా కొత్త అర్థంలో నిరంతరం ఉపయోగపడుతూనే ఉంటాయి. ఏ అనుభవం, ఏ అధ్యయనం వృధా పోదు. జీవితమంతా ఏదో ఒక రకంగా ఉపయోగపడుతూనే ఉంటాయి అని త్రిపురనేని మధుసూధనరావు చెప్తుండేవాడు. అప్పుడు నేను 'పుస్తకాలు కూడా వాలి విద్యలు' అని ఇద్దరినీ విమర్శిస్తూ వ్యాసం రాశాను. అది అచ్చువేయడానికి ఇద్దరూ నిరాకరించారు. ఆ వ్యాసాన్ని 'జ్ఞానం పుట్టుక' అనే పుస్తకంగా ప్రచురించాను. ఆ వ్యాసం ప్రారంభంలో చిన్నప్పుడు రాజన్న చేసిన చర్చను ఉదహరిస్తూ ప్రారంభించాను. నువ్వు చూసిందంతా నేను ఇదివరకు చూసిందే. అనే పద్ధతిలో ఎదుటివారినుంచి తీసుకుని, ఎదుటివారిని ఓడించే వాలి విద్య వీళ్ళది అని జ్ఞానం ఎలా పుడుతుందో, సైన్స్ టెక్నాలజీ అభివృద్ధిలో భాగంగా చక్రం, సైకిల్ చక్రాలుగా అభివృద్ధి పరిచిన తీరు గురించి 'జ్ఞానం పుట్టుక'లో వివరించాను. అలా చిన్నప్పుడు రాజన్న చేసిన చిలిపి చేష్ట ఒక పెద్ద తార్కిక, తాత్విక, సైద్ధాంతిక జ్ఞాన శాస్త్రాలకు ఉపయోగపడింది.

బూస పెద్దలింగం, చిన్నలింగం తదితరులతో గిల్లీదండ, గాలంతో చేపలు పట్టడం, బొంగరాలు తిప్పడం, పతంగులు ఎగురవేయడంలో దోస్తాని. మ్యానపూరి రాజనర్సయ్య, విజయ, నలువాల, బండి రాధాకృష్ణ, ఎ.ఎల్. కాంతం తదితరులతో కోతికొమ్మంచి, కుండలటొక్కా తదితర ఆటలు ఆడుకునేవాళ్ళం.

బాల్యంలో సాగిన యింత చక్కని పిల్లల సోషలిస్టు సమాజాన్ని ఎవరు నిర్మూలించారు! బహుశా పెద్దలే. కుటుంబ వ్యవస్థకు వంశపారంపర్యానికి పరిమితమైన పెద్దల ఆలోచనే కుటుంబం పరిధిని అధిగమించి సోషలిస్టు సమాజంగా ఎదిగే పిల్లల్ని తిరిగి స్వార్థపరులుగా కుటుంబ పరిధిలోకి కుదిస్తున్నది.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## బండి సంజయ్ అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నా బోనకల్ మండల బీజేపీ నాయకులు



బోనకల్, జనవరి 3 ప్రజాపాలన ప్రతినిధి: జీవో నెం 317 ను సవరించాలని నిన్న రాత్రి ప్రజాస్వామ్య బద్ధంగా జాగరణ దీక్ష చేస్తున్న నటువంటి మన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నీ దౌర్జన్యంగా క్యాంప్ ఆఫీస్ లోకి పోలీసులు ప్రవేశించి అరెస్టు చేసిన తీరును బోనకల్ మండల బిజెపి నాయకులు ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మరియు మండల నాయకులు కెసిఆర్ అవలంభిస్తున్న నిరంకుశ ధోరణి రానున్న రోజుల్లో నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలతో మమేకమై తెలంగాణ రాష్ట్ర సర్కార్ కు చర్మ గీతం పాడే రోజు దగ్గరలోనే ఉందన్నారు. కేసీఆర్ అక్రమ జిఓ తీసుకొచ్చి ప్రభుత్వ ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కేసీఆర్ కొరివితో తల గోక్కున్నట్టు గా ఉందని బండి సంజయ్ మీద జరిగిన పాశవిక అప్రజాస్వామిక దౌర్జన్య అరెస్టును ఖండిస్తున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు విరపనేని అప్పారావు, జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ నాగేశ్వరరావు, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవి , బిజెపి యువనేత ఎన్ఆర్ఐ బిపి నాయక్, యువజన మోర్చా మండల అధ్యక్షుడు కాలసాని పరశురామ, బీజేపీ మండల ఓబీసీ ప్రధాన కార్యదర్శి మరీదు పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా లో డాక్టర్ పద్మజా సంతాన సాఫల్య కేంద్రం సేవలు




హైదరాబాద్ ప్రతినిధి: పిల్లలకు పాదచారులకు, వృద్ధులకు, భక్తులకు అనువుగా ఉండడానికి సిమెంట్ బెంచీ లను ఉదారంగా హైదరాబాద్ హబ్సిగూడ, డా.పద్మజ సంతాన సాఫల్య కేంద్రం, ఏర్పాటు చేశారు. రోటరీ క్లబ్ అఫ్ మంజీరా, సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన సంగారెడ్డి జిల్లాలోని సంగారెడ్డి, పఠాన్ చెరువు, రుద్రారం ప్రాంతాల్లో హైదరాబాద్ హబ్సిగూడ లోని డా.పద్మజ సంతాన సాఫల్య కేంద్రం వారి సహకారంతో పిల్లలు పాదచారులు, వృద్ధులు సేద తీర్చుకోవడానికి అనువుగా ఉండడానికి సిమెంట్ బెంచీ లను ఉచితంగా ఏర్పాటు చేశారు. సంగారెడ్డి పట్టణం, పఠాన్ చెరువు, రుద్రారం లోని దేవాలయాలు, పార్కులు, జన సంచారం ఉన్న ప్రదేశాల్లో సిమెంట్ బెంచీ లను ఏర్పాటు చేశారు. రుద్రారం గణేష్ దేవాలయంలో (26) సిమెంట్ బెంచీ లను ఏర్పాటు చేశారు. ఇలాంటి సౌకర్యాలను ఉచితంగా ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలు సంతోషంతో సంస్థకు అభినందనలు తెలియజేశారు. డాక్టర్. పద్మజా సంతాన సాఫల్య కేంద్రం హబ్సిగూడ వారు చేసే సేవలు అమోఘమైనదని రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా సంగారెడ్డి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమం నందు రోటరీ సంస్థ మాజి ప్రాంతీయ అధ్యక్షుడు పూసల లింగాగౌడ్, క్లబ్ అధ్యక్షులు కార్యదర్శి, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 12న జరుగు మాదిగ విద్యార్థి గర్జనను జయప్రదం చేద్దాం కూరపాటి ప్రభాకర్ మాదిగ



ఎర్రుపాలెం డిసెంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు ఫిబ్రవరి 12న హైదరాబాదులో జరుగు మాదిగ విద్యార్థి గర్జన విజయవంతం చేయాలని మాదిగ విద్యార్థుల ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో మండల అధ్యక్షులు మేకల రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూరపాటి ప్రభాకర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించడానికి ఫిబ్రవరి 12న విద్యార్థుల గర్జన కు గ్రామగ్రామాన మాదిగ విద్యార్థులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని, మాదిగ జాతి గా పుట్టిన ప్రతి ఒక్క మాదిగ బిడ్డ ఈ పోరాటంలో పాల్గొనాలని, మన కోసం నిరంతర కృషి చేస్తున్న మందకృష్ణ మాదిగ ను గుర్తు పెట్టుకొని ఈ యొక్క సభను విజయవంతం చేయాలని, మనకు కల్పించిన రిజర్వేషన్లను మనకు వచ్చే విధంగా పోరాడాలని ఈ సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కూరపాటి సునీల్ మాదిగ, శ్యాం మాదిగ, వి హెచ్ పి ఎస్ మండల నాయకులు వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లా నాయకులు ఆరూరి రమేష్, దేవరకొండ వెంకటేశ్వర్లు మాదిగ, బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ అక్రమ అరెస్టును ఖండిస్తూ మండల బిజెపి ఆధ్వర్యంలో నిరసన



ఎర్రుపాలెం డిసెంబర్ 3 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని బిజెపి మండల అధ్యక్షుడు మొక్కపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బండి సంజయ్ అక్రమ అరెస్టును నిరసిస్తూ మండల%శీ% లో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. బండి సంజయ్ ఆదివారం తన కార్యాలయంలో తలపెట్టిన జాగరణ దీక్షను భగ్నం చేసేందుకు పోలీసులు చేసిన వికృత చేష్టలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, మండల బిజెపి మోర్చా మొక్కపాటి శ్రీనివాసరావు అన్నారు. గ్రిల్స్ ను గ్యాస్ తో కట్ చేసి దీక్షను అడ్డుకోవడం హేయమైన చర్య అని అన్నారు. బీజేపీ జెండా లు చేతగాని ప్రభుత్వం పై వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వం వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని కేంద్రంలో ప్రభుత్వం మాది ఉన్న మేము సహించి ఉంటున్నాము అని, ఏదైనా కావాలి అంటే కేంద్రంతో కావాలి, అలాంటిది మా నాయకుడు ని అరెస్టు చేయడం చాలా బాధాకరమని, దీక్షను భగ్నం చేయడం చాలా దారుణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాము గౌడ్, దేవరకొండ కోటేశ్వరరావు,వేమా కొండలరావు తదితరులు పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఠాగూర్ లో సావిత్రి బాయి పూలే జయంతి




వైరా, జనవరి 02 : సావిత్రిబాయి పూలే 91 వ జయంతి పురస్కరించుకొని స్థానిక ఠాగూర్ విద్యా సంస్థలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జనవరి 3, 1831న మహారాష్ట్రలో జన్మించారని, జ్యోతిరావు పూలే తో ఆమెకు వివాహం జరిగిందని, భారతదేశంలో ప్రమాదకరమైన పిడివాద భావనలను, చాందస సాంప్రదాయాలను కూల్చడానికి విద్య ఒక్కటే మార్గం అని భావించి, స్త్రీ విద్యా వ్యాప్తి కోసం అనేక పాఠశాలలు స్థాపించారని, సావిత్రిబాయి పూలే విద్యా ప్రాముఖ్యతను గుర్తించి దళిత, అణగారిన వర్గాలకు సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక సమాన హక్కులు సాధించుటకై పోరాటం చేశారని, ఆనాటి సమాజంలో భౌతికంగా మానసికంగా అగ్రకుల, మత, చాందస వాద ఆధిపత్య భావ జాల%శీ%నుండి విముక్తి తో పాటు శ్రీ విద్యా, సమానత్వం కోసం పోరాడారని మహిళా హక్కులే మానవ హక్కుల అని తొలిసారిగా నినదించారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే కుగ్రామంగా మారిన స్త్రీ వివక్ష కొనసాగుతుందని, ఇప్పటికైనా పాలకులు మహిళలు అన్ని రంగాల్లో సమానత్వం సాధించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంయోగిత ప్రిన్సిపాల్ కృష్ణారావు, రామకృష్ణ, గుంటుపల్లి కృష్ణ, నాగలక్ష్మి, లత అధ్యాపకులు పాల్గొన్నారు.

## వి యన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పూలే అవార్డ్ ప్రధానం



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :వి యన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వల్లం నవీన్ ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పూలే 2022 అవార్డును ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజసేవలో పార్థ ధ్వజ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ కు డైనమిక్ సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జె డి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా సావిత్రిబాయి పూలే అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మనము చేసే ప్రతి సేవ ను భగవంతుడు గుర్తిస్తాడని పార్థ ధ్వజ ప్రెసిడెంట్ విజయభాస్కర్ సేవలను కొనియాడారు, ముందు ముందు భవిష్యత్తు లో వీలైనన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు ,అనంతరం ప్రెసిడెంట్ విజయభాస్కర్ మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేసే భాగ్యం కలగడం ఆనందకరం అన్నారు. జెడి లక్ష్మీనారాయణ చేతులమీదుగా అవార్డు తీసుకోవడం చాలా గొప్ప విషయం అని ముందు ముందు ఇంకా సేవా కార్యక్రమాలు చేపడతామని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి న్యూఢిల్లీ సముద్రాల వేణుగోపాల్, ప్రముఖ సాహితీవేత్త కోయ వెంకటేశ్వరరావు,పార్థ ధ్వజ ట్రస్ట్ సభ్యులు ఇనుప కృతిక శ్రీనివాస్ వెంకటేశ్వరరావు దుర్గారావు కన్వీనర్ జే డీ ఫౌండేషన్ అరుణ తదితర సభ్యులు పాల్గొన్నారు...

## నూతన సంవత్సర వేడుకల్లో కెటిఆర్ తో ఖేడ్ ఎంఎల్ఏ



హైదరాబాద్ 2 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: కెటిఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసిన ఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి. సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ శాసన సభ్యుడు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆదివారం నాడు కల్వకుంట్ల తారకరామారావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర కానుకగా కెటిఆర్ స్వయంగా సెల్ఫీ తీశారు. ప్రస్తుతం ఈ చిత్రం సోషల్ మీడియా లో వైరల్ అవుతుంది.

## ఇండియన్ స్టార్ అచీవర్ అవార్డును అందుకున్న 2022- డాక్టర్.సుదాకర్ బట్టు



హైదరాబాద్ 3 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: యాదాద్రి జిల్లా వాసికి 'ఇండియన్ స్టార్ అచీవర్ అవార్డును -2022 ప్రధానం చేసిన మయూరి ఆర్ట్ అండ్ స్వర్ణ భారతి ఫౌండేషన్. హైదరాబాద్ లోమయూరి ఆర్ట్స్ అండ్ స్వర్ణ భారతి ఫౌండేషన్ వారు 'ఇండియన్ స్టార్ అచీవర్ అవార్డును -2022 ' ప్రధానం చేశారు. ఈ అవార్డును వైస్ చైర్మన్ ప్రొడ్యూసర్ సెక్టర్ తెలుగు ఫిలిం ఛాంబర్ శ్రీ లైన్ సాయి వెంకట్ కమెడియన్ సినిమా ఆర్టిస్ట్ శ్రీ గౌతమ్ రాజు లో చేతుల మీదుగా డాక్టర్ సుధాకర్ భట్టు కు అవార్డును ప్రదానం చేశారు. అవార్డు ను అందించిన సంస్థ కు మరియు సభ్యులకు డాక్టర్.సుధాకర్ బట్టు కృతజ్ఞతలు తెలియజేశారు. 'ఇండియన్ స్టార్ అచీవర్ అవార్డును -2022' అవార్డు డాక్టర్. సుధాకర్ బట్టు కు ప్రకటించిన సంగతి తెలిసి యాదాద్రి భువనగిరి జిల్లా లో అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. తాల్క ట్రస్టు (భరత్ కుమార్ మెమోరియల్ సంస్థ మాటూరు) సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు శిష్యులు డాక్టర్.సుధాకర్ బట్టు కు అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



బోనకల్, జనవరి 3 ప్రజాపాలన ప్రతినిధి: భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు ప్రముఖ సంఘసేవకురాలు క్రాంతి జ్యోతి శ్రీమతి సావిత్రి బాయి పూలే 190 వ జయంతి ని బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి మహిళా ఉపాధ్యాయురాలు కావటం మరియు పెళ్లయిన తర్వాత భర్త ప్రోత్సాహంతో చదువుకుని ఉపాధ్యాయరాలు కావటం ఆ రోజుల్లో ఆడ పిల్లలను బడికి పంపకపోవడం వల్ల మహిళలు చదువులలో వెనుక పడిపోవడం జరిగిందనీ, భర్త ప్రోత్సాహంతో చదువుకొని అనేక సంఘ సంస్కరణలలో పాల్గొని ఆనాటి మూఢనమ్మకాలపై పోరాటం చేసిన మహిళా ఉపాధ్యాయరాలుగా గుర్తింపు పొందిందనీ, ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఆడపిల్ల చదువులో మరియు అన్ని విషయంలో ముందు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ప్రసాద్ బాబు జోనాతన్ బాబు, శ్రీనివాసరావు, తిరుపతి రావు, ఏ రాజేందర్ , లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ , రాజేంద్ర , ఏ యు ఎం కృష్ణ , ధనలక్ష్మి , ప్రేమ్ కుమార్ రెడ్డి , రవికుమార్ , షాహిదా మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన వైరా సిఐ వసంత్ కుమార్..




తల్లాడ, జనవరి 3 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని ఎన్టీఆర్ నగర్లో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటనా స్థలాన్ని వైరా సిఐ వసంత్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తల్లాడ పోలీసులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. దగ్ధమైన ద్విచక్ర వాహన ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలం పక్కన మామిడి తోటలు, చుట్టుపక్కల ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తల్లాడ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ, హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావు, కానిస్టేబుల్ జలీల్, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.



# పూరితో రెండోసారి అంటున్న విజ్జూ భాయ్!




విజయ్ దేవరకొండ తన కెరియర్ ను మొదలుపెట్టిన దగ్గర నుంచి గ్యాప్ తీసుకోలేదు. చేసింది చాలా తక్కువ సినిమాలే అయినా ప్రేక్షకులపై ఆయన చూపించిన ప్రభావం ఎక్కువ. అందువలన ఫ్లాపులు ఆయన కెరియర్ పై పెద్దగా ప్రభావం చూపించలేకపోయాయి. విజయ్ దేవరకొండ పైకి చాలా రఫ్ గా కనిపించినా సమయాన్ని వృథా చేసే టైప్ కాదు. ఒక సినిమా తరువాత ఒక సినిమాను చకచకా లైన్లో పెట్టేస్తుంటాడు. అయితే కరోనా కారణంగా 'లైగర్' విషయంలో మాత్రం గ్యాప్ వచ్చేసింది. ఈ సినిమా కోసం ఆయన రెండేళ్ల సమయాన్ని కేటాయించవలసి వచ్చింది. నిజానికి పూరి కూడా నాన్చే రకం కాదు .. ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేద్దామనే ఉద్దేశంతో కరణ్ జొహార్ రంగంలోకి దిగకపోయినా కరోనా కాళ్లు అడ్డం పెట్టకపోయినా ఈ పాటకి మూడు సినిమాలు తీసేసి ఉండేవాడు. ఇద్దరూ ఈ ప్రాజెక్టు పై ఇంత శ్రద్ధ పెట్టి పనిచేయడానికి మరో కారణం ఈ కంటెంట్ పై ఉన్న నమ్మకమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ సినిమా తరువాత తన కెరియర్ మరో స్థాయి గ్రాఫ్ ను చూపించనుందనే ఆశతోనే విజయ్ దేవరకొండ వెయిట్ చేస్తున్నాడు. 'బాహుబలి' తరువాత ప్రభాస్ రేంజ్ ఆకాశం దిశగా దూసుకుపోయినట్టు విజయ్ దేవరకొండ కూడా ఒక రాకెట్ లా మారిపోతాడేమో. ఇక విజయ్ దేవరకొండని చూసిన ఎవరికైనా ఆయన ఎలాంటి టెన్షన్స్ పెట్టుకోడనే విషయం అర్థమైపోతుంది. అలాగే పూరి కూడా ఎలాంటి టెన్షన్స్ తీసుకోకుండా కూల్ గా వర్క్ చేస్తూ ఉంటాడు. విజయ్ దేవరకొండకి యూత్ తో పాటు మాస్ లోను మంచి ఇమేజ్ ఉంది. మరింత మాస్ ఇమేజ్ ఇవ్వగలిగే సత్తా పూరికి ఉంది. అందువల్లనే ఈ ఇద్దరి మధ్య కూడా మంచి బాండింగ్ ఏర్పడింది. ఒకరిపై ఒకరికి ఒక దర్శకుడు .. హీరో మధ్యకి మించిన సాన్నిహిత్యం ఏర్పడిపోయింది. అందువల్లనే ఈ ఇద్దరూ కలిసి మరో పాన్ ఇండియా సినిమా చేయాలనే ఆలోచనలో ఉన్నట్టుగా చెప్పుకుంటున్నారు. విజయ్ దేవరకొండ దగ్గర మైత్రీ మూవీస్ వారి అడ్వాన్స్ ఉంది .. అలాగే ఆయనతో సినిమా చేయడాకి శివ నిర్వాణ సిద్ధంగా ఉన్నాడు. సహజంగానే శివ నిర్వాణ సినిమాల్లో లవ్ .. ఫ్యామిలీ ఎమోషన్స్ ఎక్కువగా ఉంటాయి. అలాంటి కథనే ఆయన విజయ్ దేవరకొండ కోసం రెడీ చేసినట్టుగా చెప్పుకుంటున్నారు. అందువలన విజయ్ దేవరకొండ ముందుగా శివ నిర్వాణ సినిమాను చేసి పూరి మళ్లీ తన సెటప్ రెడీ చేసుకున్నాక అటు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఇక సురేందర్ రెడ్డి .. హరీశ్ శంకర్ వంటి దర్శకులు విజయ్ దేవరకొండతో సినిమాలు చేయడానికి ఉత్సాహాన్ని చూపిస్తున్నారనే టాక్ కూడా బలంగానే వినిపిస్తోంది.

# ఎరక్కపోయి ఇరుక్కుపోయిన ఆచార్య!

మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ ఆర్.ఆర్.ఆర్ వాయిదా పరిశ్రమని ఎంతగా ఇబ్బంది పెడుతుందో తెలిసిందే. జనవరి 7న రిలీజ్ అవ్వాల్సిన ఆర్.ఆర్.ఆర్ వాయిదా పడింది. దీంతో మళ్లీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో క్లారిటీ లేదు. ఏప్రిల్ లో రిలీజ్ అని ప్రచారం సాగుతుంది.. కానీ రిలీజ్ అయ్యే వరకూ గానీ అసలు సంగతేంటి? అన్నది తేలదు. మరి ఇలాంటి సందిగ్ధంలో ఆచార్య రిలీజ్ ఎరక్కపోయి ఇరుక్కుపోయిందా? అంటే అవుననే తెలుస్తోంది. ఆర్.ఆర్.ఆర్ రిలీజ్ తర్వాత ఆచార్య రిలీజ్ చేయాలన్నది డీల్. ఆ ఒప్పంద ప్రాతిపదికనే రామ్ చరణ్ ఆచార్యలో నటించడానికి దర్శకుడు రాజమౌళి ఒప్పుకున్నారు. లేదంటే తన సినిమా మధ్యలో ఉండగా మరో సినిమా కమిట్ మెంట్ కు జక్కన్న ఎంతమాత్రం ఒప్పుకోరు. మార్కెట్ స్ట్రాటజీ ప్రకారమే జక్కన్న చరణ్ ని అలా లాక్ చేసారు అన్నది వాస్తవం. తాజాగా ఈ విషయం మరోసారి తెరపైకి వచ్చింది. ఎట్టి పరిస్థితుల్లో ఆర్.ఆర్.ఆర్ రిలీజ్ కాకుండా ఆచార్య రిలీజ్ అవ్వడానికి వీలు లేదన్నది మేకర్స్ మరోసారి ఉద్ఘాటించినట్లు సమాచారం. దీన్నిబట్టి ఆర్.ఆర్.ఆర్ రిలీజ్ తర్వాతే ఆచార్య రిలీజ్ అవుతుందని లీక్ అందింది. పరిస్థితులు అన్ని సక్రమంగా ఉంటే ఏప్రిల్ లో ఆర్ ఆర్ ఆర్ రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత ఆచార్య రిలీజ్ ఉంటుందని సమాచారం. అయితే ఆచార్య ఫిబ్రవరి 4న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఆర్.ఆర్.ఆర్ జనవరి 7న అని ఫిక్స్ అయిన తర్వాత ఆచార్య రిలీజ్ వాయిదా పడింది. కానీ ఆర్ ఆర్ ఆర్ వాయిదా పడింది కాబట్టి ఇప్పుడు ఆచార్య కూడా ఏప్రిల్ తర్వాతనే ఉంటుందని తెలుస్తోంది. మొత్తానికి ఆచార్య ఏం చేసినా ఆర్.ఆర్.ఆర్ వల్ల ప్రతిసారీ వెనక్కి వెళ్లాల్సి వస్తోంది. అయితే చరణ్ నటించిన రెండు భారీ సినిమాలు తక్కువ గ్యాప్ తో రిలీజవుతుండడం ఫ్యాన్స్ ని ఎగ్జయిట్ చేస్తోంది. నిజానికి దసరా బరిలో వస్తుందనుకున్న ఆచార్య ఆ తర్వాత డిసెంబర్ చివరిలో వస్తుందని తర్వాత సంక్రాంతికి వస్తుందని ప్రచారమైంది. ఆర్.ఆర్.ఆర్ వల్ల మరోసారి వాయిదా పడింది. తాజా పరిణామాల నేపథ్యంలో మరోసారి రిలీజ్ తేదీపై సందిగ్ధత ఏర్పడింది.

# రానాని ఓ రేంజ్ లో ఆడేసుకున్న బాలకృష్ణ




ఓటీటీ రియాలిటీ షోలకు ఈ మధ్య భలే క్రేజ్ వచ్చేస్తోంది. అంతే కాకుండా టాక్ షోలు కూడా పాపులర్ అయిపోతున్నాయి. ఈ సంప్రదాయానికి తెరలేపింది ఆహా ఓటీటీ. ఈ ఓటీటీ ప్లాట్ ఫామ్ కోసం నందమూరి బాలకృష్ణ హోస్ట్ అవతారం ఎత్తిన విషయం తెలిసిందే. అన్ స్టాపబుల్ విత్ ఎన్ బీకె పేరుతో ఆయన చేస్తున్న టాక్ షో ఓ రేంజ్ లో పాపులర్ కావడమే కాకుండా ఆహాకు మరింత బూస్ట్ ని అందించింది. తాజాగా బాలయ్య రానాలకు సంబంధించిన ఎపిసోడ్ ప్రోమోని నిర్వాహకులు రిలీజ్ చేశారు. ఇందులో బాలయ్య హీరో రానాని ఓ రేంజ్ లో ఆడేసుకోవడం ఆకట్టుకుంటోంది. ఎనిమిదవ ఎపిసోడ్ గా ఈ నెల 7న స్ట్రీమింగ్ కానున్న ఈ ఎపిసోడ్ ప్రోమో ఓ రేంజ్ లో అలరిస్తోంది. ప్రోమో లో స్టార్టింగ్ లో వేదిక పైకి ఎంట్రీ ఇచ్చిన రానా... బాలయ్యకు అభివాదం చేశాడు.. ఆ తరువాత నా టాక్ షోల్లో బెస్ట్ ఎపిసోడ్ ప్రతీ సీజన్ మీదే సార్ .. అని రానా అంటే... కొత్తగా చెబుతావేంటయ్యా బాలకృష్ణ అంటేనే బెస్ట్.. అని బాలయ్య పంచ్ వేశాడు...ఫస్ట్ టైమ్ బాలకృష్ణ టాక్ షో చేస్తున్నాడంటే నీకు ఏమనిపించింది? అని బాలయ్య .. రానాని ప్రశ్నించాడు. మేమందరం మాములు ట్రైన్ లో వెళుతుంటే మీరు బుల్లెట్ ట్రైన్ తీసుకుని వాచ్చారు అన్నాడు.. లాక్డౌన్ టైమ్ లో వ్యాక్సిన్ వస్తుందనుకుంటే నీ పెళ్లి న్యూస్ వచ్చిందేంటయ్యా బాబూ... అని బాలయ్య అనేసరికి అంతా గొల్లున నవ్వేశారు. రానా కూడా నవ్వేశాడు. ఏంటీ ఇంత సడన్ గా అని మళ్లీ బాలయ్య ప్రశ్నిస్తే...అంటే ఇప్పుడు చేయాల్సిన వన్నీ అయిపోయాయి మిగిలింది ఏంటంటే పెళ్లొకటే వుంది అని పెళ్లి చేసుకున్నా... అన్నాడు. ఆ వెంటనే బాలయ్య మాటల్లోనే ఫోన్ తీసి రానా దగ్గుబాటి అని గూగుల్ చేస్తే... నువ్వు ఎంత మందికి నో చెప్పావో.. ఎంత మందికి హ్యాండిచ్చావో గూగుల్ చెబుతుంది.. అనేశాడు. అది ఊరికే సార్ కావాలని వాళ్లు వాళ్లే రాసేసుకుంటారు అన్నాడు రానా.. దానికి బాలయ్య నుంచి వచ్చిన ఎక్స్ ప్రెషన్ మామూలుగా పేలలేదు. అందగాడు గురించి రాస్తారులే... ఆరడుగుల బుల్లెట్టు.. అంటూ అదరిపోయేలా మరో పంచ్ వేశారు. అది భీభత్సంగా పేలింది. ఈ సందర్భంగా బాలయ్యని రానా కొన్ని ప్రశ్నలు వేశాడు. అందులో వసుంధర గారికి మీరు ఎప్పుడైనా ఐ లవ్ యూ చెప్పారా? అని అడిగాడు. దీనికి బాలయ్య నీకెందుకయ్యా .. అంటూనే భార్య వసుందరకి ఫోన్ చేసి ఐలవ్ యూ చెప్పడం.. ఆమె నాకు తెలుసు మీరెప్పుడూ నన్ను ప్రేమిస్తూనే వుంటారని చెప్పడం నవ్వులు పూయించింది. ఆ తరువాత కంట్రోల్ లోకి వచ్చేశావ్ .. పెళ్లైయ్యాక ఇదేగా కలవడం... అని బాలయ్య అంటే.. రానా ఇదే సార్ అనడం.. కొంచెం బ్యాలెన్స్ వచ్చేసింది.. అప్పట్లో పూలరంగడిలా తిరిగే వాడివి.. అని బాలయ్య అనగానే ఈ షో ఇలాగెలుతోందా.. ఒకే అని రానా అనడం.. ఆ మాటలకు బాలయ్య పడి పడి నవ్వడం ఆకట్టుకుంటోంది. నెం. 1 యారీ షోలో రానా ఇదే తరహాలో గెస్ట్ లతో ఆడుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు రానాని అంతకు మించిన స్థాయిలో అన్ స్టాపబుల్ షో లో బాలకృష్ణ ఆడుకుంటున్న తీరు ఎపిసోడ్ ఓ రేంజ్ లో పేలడం కాయంగా కనిపిస్తోందని అంతా కామెంట్ లు చేస్తున్నారు. రానాని బాలయ్య ప్రోమో లోనే ఈ రేంజ్ లో ఆడుకుంటే ఎంటైర్ ఎపిసోడ్ లో ఏ రేంజ్ లో ఆడేసుకున్నాడో.. ఏ రేంజ్లో ఈ ఎపిసోడ్ రానా సీక్రెట్ లని బయట పెట్టనుందో అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఎపిసోడ్ ఈ నెల 7న స్ట్రీమింగ్ కానుంది.

# అప్పుడు క్రాక్ కు ఇప్పుడు అఖండ కు.. ఓటీటీ సమస్య




గత ఏడాది సంక్రాంతికి విడుదల అయిన క్రాక్ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. రవితేజ కు క్లిష్ట సమయంలో మంచి విజయాన్ని ఆ సినిమా ఇచ్చింది అనడంలో సందేహం లేదు. ఆ సినిమా విడుదల అయిన కొన్ని రోజులకే ఓటీటీ స్ట్రీమింగ్ చేసుకునేలా ఆహా వారితో ఒప్పందం చేసుకున్నారట. అయితే సినిమా కు మంచి టాక్ వచ్చి వసూళ్లు సంక్రాంతి సీజన్ దాటి తర్వాత కూడా వస్తుండటంతో ఆహా వారితో అగ్రిమెంట్ ను మార్చుకుని వారికి కొంత మొత్తం రిటర్న్ ఇచ్చి ఓటీటీ స్ట్రీమింగ్ వారం పది రోజులు ఆలస్యం చేసినట్లుగా అప్పుడు వార్తలు వచ్చాయి. ఆ విషయంలో నిజా నిజాలు గురించి క్లారిటీ ఇచ్చేందుకు మేకర్స్ ఆసక్తి చూపించలేదు. కాని ఆహా లో అనుకున్న సమయం కంటే కాస్త ఆలస్యంగానే స్ట్రీమింగ్ అయ్యింది. ఇప్పుడు అదే తరహాలో అఖండ కు కూడా సమస్య తప్పేలా లేదు. అఖండ సినిమా ను విడుదలకు ముందే డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కు ఇవ్వడం జరిగింది. భారీ మొత్తానికి సినిమా విడుదల అయిన నాలుగు వారాలకు స్ట్రీమింగ్ చేసేందుకు ఓటీటీ ఒప్పందం జరిగింది. సినిమాకు ఉన్న బజ్ నేపథ్యంలో భారీ మొత్తాన్ని హాట్ స్టార్ వారు ఈ సినిమాకు పెట్టినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ సమయంలోనే హాట్ స్టార్ లో అఖండ స్ట్రీమింగ్ కోసం జనాలు వెయిట్ చేస్తున్నారు. సినిమా విడుదల అయిన నాలుగు వారాల్లో స్ట్రీమింగ్ అవ్వాల్సి ఉంది. డిసెంబర్ 2వ తారీఖున అఖండ విడుదల అయిన విషయం తెల్సిందే. అంటే ఇప్పటి వరకు సినిమా స్ట్రీమింగ్ మొదలు పెట్టాలి. కాని సినిమా కు ఇంకా కూడా మంచి వసూళ్లు వస్తున్నాయి. మొన్న కొత్త సంవత్సరం సందర్భంగా అఖండ మళ్లీ హౌస్ ఫుల్ కలెక్షన్స్ ను రాబట్టింది. ఒక వైపు థియేటర్ లో మంచి షేర్ ను దక్కించుకుంటున్న సమయంలో ఓటీటీ స్ట్రీమింగ్ చేయడం వల్ల నష్టం కలుగుతుందనే ఉద్దేశ్యంతో మేకర్స్ మరియు బయ్యర్లు డిస్నీ ప్లస్ హాట్ స్టార్ వారికి రిక్వెస్ట్ చేసి స్ట్రీమింగ్ వాయిదా వేయించినట్లుగా తెలుస్తోంది. సంక్రాంతి వరకు కూడా అఖండ జోరు కొనసాగుతుందేమో అనిపిస్తుంది. మరి అప్పటి వరకు అఖండ ను స్ట్రీమింగ్ చేయకుండా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ ఆగుతుందా అనేది చూడాలి. సినిమా విడుదల అయిన నాలుగు వారాల్లో అంటూ ఇప్పటికే ఒప్పందం ఉంది కనుక మరో వారం రోజులు ఆగితే పర్వాలేదు కాని సంక్రాంతి వరకు ఆగాలంటే మాత్రం డిస్నీ ప్లస్ హాట్ స్టార్ కు మరీ నష్టం తప్పదు అన్నట్లుగా విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి ఆ నష్టం ను హాట్ స్టార్ భరిస్తుందా లేదా నిర్మాతల నిర్ణయం ఏంటి అనేది చూడాలి.




## పోస్ట్ ప్రొడక్షన్ లో సమంత 'శాకుంతలం'!

భారీ సెట్టింగ్ ల డైరెక్టర్ గుణశేఖర్ దర్శకత్వంలో సమంత అక్కినేని టైటిల్ రోల్ లో చేస్తోన్న సినిమా 'శాకుంతలం'. కాగా టాకీ పార్ట్ ను ముగించిన చిత్ర బృందం.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుతోంది. సినిమాలో సీజీ వర్క్ కి సంబంధించిన ప్రస్తుతం చేస్తున్నారు. మలయాళ నటుడు దేవ్ కమల్ దుష్యంతుడిగానూ, మోహన్‌బాబు దూర్వాసుడిగానూ నటిస్తున్నారు. అల్లు అర్జున్ తనయ అర్హ భరతుడిగా కనిపించబోతోంది. గుణటీమ్ వర్క్స్, దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై సంయుక్తంగా ఈ చిత్రం నిర్మాణం జరుపుకుంటుంది. మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో సమంత గెటప్ అద్భుతంగా ఉండబోతోందని తెలుస్తోంది. సమంత నటిస్తున్న మొట్టమొదటి పౌరాణిక చిత్రం కావడంతో 'శాకుంతలం'పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

# క్రిటిక్స్ పెదవి విరిచేసినా ఇంత పెద్ద హిట్లు ఎలా?




ఆ రెండు సినిమాల ప్రివ్యూలు వీక్షించాక క్రిటిక్స్ పెదవి విరిచేశారు. ఏవో కొన్ని కమర్షియల్ అంశాలు తప్ప కంటెంట్ పరంగా ఏమంత మ్యాటర్ లేదని విమర్శించారు. కానీ ఆ రెండు సినిమాలు అనూహ్యంగా పెద్ద విజయాల్ని నమోదు చేసాయి. ఇంత క్రైసిస్ లోనూ రికార్డుల్ని బ్రేక్ చేస్తూ ఆశ్చర్యపరుస్తున్నాయి. డిసెంబర్ లో వారం గ్యాప్ తో విడుదలైన అఖండ-పుష్ప సినిమాలు జనవరిలోనూ అద్భుత వసూళ్లను సాధిస్తున్నాయంటే అర్థం చేసుకోవచ్చు. ఓవైపు ఒమిక్రాన్ భయాలు అంతకంతకు పెరుగుతున్నా మెట్రోల్లో 50 శాతం ఆక్యుపెన్సీ నియమాలు ఉన్నా కానీ.. ఈ రెండు చిత్రాలు స్థిరంగా వసూళ్లను సాధిస్తుండడం ఆశ్చర్యపరుస్తోంది. ట్రేడ్ వర్గాల ప్రకారం.. శని- ఆదివారాల్లో అఖండ బి- సి సెంటర్లలో భారీ వసూళ్లను సాధించింది. చాలా థియేటర్లు హౌస్ ఫుల్స్ అయ్యాయి. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన కలెక్షన్లను సాధించింది. ఇంకా వారాంతాల్లో ఈ చిత్రానికి భారీ వసూళ్లు కురుస్తున్నాయి. అఖండ బాలయ్య కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా 80 కోట్లకు పైగా షేర్ సాధించింది. బాలకృష్ణకు తొలి 100కోట్ల గ్రాస్ క్లబ్ చిత్రంగా రికార్డులకెక్కింది. పుష్ప విషయానికి వస్తే.. అల్లు అర్జున్ నటించిన ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలతో పాటు ఇరుగు పొరుగు భాషల్లో అనూహ్య విజయం అందుకుంది. అమెరికాలోనూ సత్తా చాటింది. హిందీ వెర్షన్ వసూళ్లు ఎలా ఉంటాయోనని భావించినా కానీ.. ఉత్తరాదిన షాకింగ్ వసూళ్లను సాధిస్తోంది. జనవరి 1న అద్భుతమైన అత్యధిక సింగిల్ డే కలెక్షన్ లతో ఈ చిత్రం ఇప్పుడు బాలీవుడ్ లో 57 కోట్ల గ్రాస్ కు దగ్గరగా ఉంది. నిజానికి మొదట ఈ చిత్రం గరిష్టంగా 25 కోట్లు పైగా వసూలు చేస్తుందని భావిస్తే అందుకు డబుల్ వసూలు చేసింది. ఈ చిత్రం కేవలం హిందీ రంగం నుండి రూ. 75 కోట్ల గ్రాస్ వసూలు చేస్తుందని అంచనా. పుష్ప ఇటీవలే 300 కోట్ల క్లబ్ లో చేరింది. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ సూర్యవంశీని సైతం వెనక్కి నెట్టి 2021లో భారతదేశపు అతిపెద్ద వసూళ్లను సాధించింది. నిజానికి ఇలాంటి క్రైసిస్ లో అంత గొప్ప ఫీట్ సాధించడం అన్నది అసాధారణం. ఎన్బీకేకి అఖండ.. అల్లు అర్జున్ కి పుష్ప కెరీర్ లో ఎన్నటికీ మరువలేనివిగా రికార్డులకెక్కాయి.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989